స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 81 | ఆదివారం, 9 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 81 | SUNDAY, AUGUST 9, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## పెద్ది కుటుంబానికి పెద్దదిక్కుగా కేసీఆర్

- బాధిత కుటుంబానికి రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం
- నేడు నల్లబెల్లికి బీఆర్ఎస్ అధినేత కెసిఆర్

2

# జలధార-జలహారతి నిరంతరం

- తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళిక
- ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- సాధారణం కంటే 39 శాతం లోటు వర్షపాతానికి అవకాశం
- రిజర్వాయర్లలో తాగునీటి కోసం నీటిని నిల్వ చేయాలి
- అందుబాటులో ఉన్న నీటిని ఒడిసిపట్టుకోవాలి
- తాగునీరు లేని ప్రాంతాలను గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు
- నీటి కొరత ప్రాంతాలకు మైక్రో బేసిన్ అనుసంధానంపై పరిశీలన
- జలధార-జలహారతిపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం



అమరావతి, ఆగస్టు 8 (వార్త వేదిక సూర్య):

జలధార 'జలహారతి ఇక నిరంతర కార్యక్రమమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. జలధార జలహారతిపై సీఎం శనివారం సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సవిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు ప్రణాళికతో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నీటి లభ్యత తగ్గినా పరిశ్రమలకు అవసరమైన నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. నీటి పొదుపు, వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. ఆయా జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ ఏడాది సాధారణం కంటే 39 శాతం తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. జూన్ నుంచి డిసెంబర్‌లో సాధారణ వర్షపాతం 867 మిల్లివిటర్లుగా ఉందని వెల్లడించారు. కాగా.. ప్రస్తుతం 525 మిల్లీమీటర్లు మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఆగస్టులో 56శాతం లోటు వర్షపాతం ఉండే అవకాశం ఉందని తెలిపారు. రిజర్వాయర్ల నీటి నిల్వలపైనా ఎల్‌నినో మిగతా 2లో..





# 150 పోస్టులు.. పోటెత్తిన నిరుద్యోగులు

- హైడ్రాలో డ్రైవర్ ఉద్యోగాలకు వేలదిగా తరలివచ్చిన నిరుద్యోగులు
- హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో గందరగోళం, తోపులాట
- సరూర్ నగర్ ఘటన ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే
- రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ హామీ మోసానికి నిదర్శనం
- ఎక్స్ వేదికగా మండిపడ్డ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు
- నిరుద్యోగ యువతపై ఇంత కాఠిన్యమా?
- సరూర్‌నగర్ ఘటనపై మండిపడ్డ బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు

హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 8 (వార్త వేదిక సూర్య):

నగరంలోని సరూర్‌నగర్ స్టేడియం వద్ద తోపులాట జరిగింది. హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు పోటెత్తారు. శనివారం, ఆదివారం డ్రైవర్ల ఎంపిక ఉంటుందని హైడ్రా ప్రకటించింది. దీంతో ఇందులో పాల్గొనేందుకు నిరుద్యోగులు భారీగా తరలి రావడంతో తోపులాట జరిగింది. ఇటీవల హైడ్రా విడుదల చేసిన 150 డ్రైవర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన రిక్రూట్‌మెంట్ ప్రక్రియ తీవ్ర గందగోళానికి దారి తీసింది. డ్రైవర్ పోస్టల కోసం రాష్ట్రంలోని నలుమల నుంచి వేలాది మంది నిరుద్యోగ యువత శనివారం తెల్లవారుజామున 4 గంటల నుంచే భారీగా సరూర్‌నగర్ స్టేడియానికి చేరుకున్నారు. కేవలం 150 పోస్టులు ఉండగా.. ఊహించిన రీతిలో వేలాది మంది పోటెత్తడంతో స్టేడియం మొత్తం నిరుద్యోగులతో కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో కొంత ఉద్రిక్తత, తోపులాట చోటుచేసుకుంది. గంటల తరబడి లైన్లలో వేచి ఉన్నప్పటికీ అధికారుల వైపు నుంచి సరైన ఏర్పాట్లు లేకపోవడంతో నిరుద్యోగులు అసహనం వ్యక్తం చేశారు. కనీసం తాగడానికి మంచి నీరు కూడా ఏర్పాటు చేయకపోవడంతో లైన్లలో వేచి ఉన్న యువత.. నిర్వాహకుల తీరుపై ఆందోళనకు దిగారు. ఉద్యోగం కోసం జిల్లాలు దాటి వస్తే అధికారులు నిర్లక్ష్యంగా ప్రవర్తించారంటూ నిరుద్యోగులు వాపోతున్నారు. వెంటనే స్థానిక పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం అభ్యర్థులకు టోకెన్ ఇచ్చి వెనక్కి పంపిస్తున్నట్లు తెలుస్తోంది. టోకెన్‌లో చెప్పిన టైమ్ ప్రకారం అక్కడకు వచ్చి ఈవెంట్స్‌లో పాల్గొనాలని నిర్వాహకులు చెబుతున్నారు.

### సరూర్ నగర్ ఘటన ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే: హరీష్‌రావు

హైడ్రాలో డ్రైవర్ పోస్టుల భర్తీకి వచ్చిన నిరుద్యోగులను ప్రభుత్వం అవమానించిందంటూ బీఆరఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ విడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. విద్యార్థులు, నిరుద్యోగులు అంటే ప్రభుత్వానికి ఎందుకింత కక్ష అంటూ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తూ.. 32 నెలలు దాటినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు. రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్ అయ్యిందంటూ ఫైర్ అయ్యారు. అధికారం కోసం ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగులను నెత్తిన పెట్టుకున్నారు. ఉద్యోగాలు ఇస్తామని హామీలు గుప్పించారు. ఇప్పుడు అదే నిరుద్యోగులు ఉద్యోగాల కోసం మిగతా 2లో..

# ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

- రైతులు ఆరుతడి పంటల వైపు రైతులు మళ్లాలి
- నాగార్జునసాగర్‌లోని నీరు తాగునీటికే సరిపోతుంది
- రైతులకు అధికారులు అండగా ఉండాలి
- ఎస్ఎల్‌బీసీ పనులు 2028 ఆగస్టు నాటికి పూర్తి
- జిల్లాలో 4 లక్షల ఎకరాలకు సాగునీరు లక్ష్యం
- వర్షపు ప్రతి చుక్కను ఒడిసిపట్టాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- భూగర్భ జలాలను పెంచేందుకు చర్యలు చేపట్టాలి




నల్గొండ/హైదరాబాద్, ఆగస్టు 8 (వార్తా వేదిక సూర్య):

ఎల్‌నినో ప్రభావంతో నల్లగొండ జిల్లాలో సాగునీటి పరిస్థితులు ఆందోళనకరంగా మారుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు వేసుకునేలా అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా అవగాహన కల్పించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఉన్న నీరు తాగునీటికే సరిపోతుందని, పై నుంచి నీరు వచ్చే అవకాశాలు కూడా తక్కువగా ఉన్నందున పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టాలని సూచించారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ బి.చంద్ర శేఖర్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, సాగునీరు, రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితిని అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు డెడ్ స్టోరేజీలో ఉందని మంత్రి తెలిపారు. శ్రీశైలం నుంచి నీరు వచ్చినప్పటికీ ప్రస్తుతం పంటలకు సాగునీరు అందించే పరిస్థితి లేదన్నారు. ఉన్న నీరు 2027 జూన్ వరకు తాగునీటి అవసరాలకు సరిపోయే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. నాగార్జునసాగర్ నిండినప్పటికీ చెరువులు నింపే పరిస్థితి ఉండకపోవచ్చని, బోర్ల కింద కూడా భూగర్భ జలాలు తగ్గుతున్నందున రైతులకు అధికారులు, ప్రజాప్రతినిధులు అండగా నిలవాలని కోరారు. జిల్లాలో మిగతా 2లో..






# క్షుద్ర రాజకీయాలు కాంగ్రెస్‌కే చెల్లు

- తెలంగాణ కోసం కొట్లాడిన మాకు తెలియదు
- నీటి వాటాల విషయంలో తేడా వస్తే తెలంగాణ భగ్గుమంటది
- నీళ్లు ఎత్తిపోయడం కూడా చేతకాని సిఎం రేవంత్ రెడ్డి
- మీడియా సమావేశంలో మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్



హైదరాబాద్, ఆగస్టు 8 (వార్త వేదిక సూర్య):

క్షుద్రపూజలు అని చెప్పి క్షుద్ర రాజకీయాలు చేస్తున్నది కాంగ్రెస్ పార్టీయేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ కోసం కొట్లాడిన వాళ్లం. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన వాళ్లం. క్షుద్ర రాజకీయాలు చేయవలసిన అవసరం తమకు లేదని వెల్లడించారు. అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ బాగుండాలని కోరుకుంటాం. కాంగ్రెస్ లాగా పార్టీ క్షుద్ర రాజకీయాలు మాకు తెలియదని పేర్కొన్నారు. హరీష్ రావు గుడికిపోతే తప్పా? ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయవచ్చా? కాంగ్రెస్ పార్టీలాగా మేడిగడ్డకు, చెక్ డ్యామ్‌లోనూ ధ్వంసం చేసి ఓట్లు దండుకోవాలని మిగతా 2లో..



# ఎస్ఐఆర్‌పై బీజేపీ దృష్టి

- అర్హులైన ప్రతి ఓటరును నమోదు చేయాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు
- ఆగస్టు 10లోగా ఓటరు నమోదు పూర్తి చేయాలి
- సరూర్‌నగర్ ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

## నేడు,రేపు హైదరాబాద్ బోనాలు

### పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, ఆగస్టు 8 (వార్త వేదిక సూర్య):

హైదరాబాద్‌లో బోనాల ఉత్సవాలు ఆగస్టు 9, 10 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో ప లు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టిన ట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. లాల్ దర్వాజా, కార్వాన్ దర్బార్ మైసమ్మ, అంబర్ పేట్ మహంకాళి, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయాల పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు వెల్లడించారు. లాల్ దర్వాజా బోనాల నేపథ్యంలో పాతబస్తీలో ఆగస్టు 9వ తేదీన ఉదయం 6 గంటల నుంచి, 10వ తేదీ న ఉదయం 9 గంటల నుంచి ఊరేగింపు ము గిసే వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. మదీనా ఎక్స్ రోడ్డు నుంచి ఇంజిన్ బౌలి (చార్మినార్, నాగుల్ చింతా మీ దుగా) రహదారి బోనాల ఊరేగింపు పూర్త య్యే వరకు పూర్తిస్థాయిలో ఈ రోడ్డును మూసివేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు వివరించారు. ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలకు చార్మినార్, ఫలక్‌నుమా వైపు నో ఎంట్రీ ఉంటుం దని తెలిపారు. వాహనదారులను ప్రత్యామ్నా య మార్గాల్లోకి మళ్లించినట్లు వెల్లడించారు. కార్వాన్ దర్బార్ మైసమ్మ బోనాల సందర్భం గా ఆగస్టు 8వ తేదీ రాత్రి 9 గంటల నుంచి ఆగస్టు 10వ తేదీ ఉదయం వరకు పురానాపూ ల్, జియాగూడ, టప్పాచబుత్రా పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. అంబర్‌పేట్ మహంకాళి ఆలయం వద్ద ఆగస్టు 9వ తేదీ ఉదయం 6 గంటల నుంచి ఆ గస్టు 10వ తేదీ మధ్యాహ్నం 12గంటల వర కు మళ్లింపులు ఉంటాయని ట్రాఫిక్ పోలీసు లు తెలిపారు. బస్సులు, భారీ వాహనాలు అంబర్‌పేట్ 'లఓల్లవర్ విడుగా వెళ్లాలని సూచించారు. చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయం వద్ద ఆగస్టు 9, 10వ తేదీల్లో ఉదయం 5 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. సీతాఫల్‌మండి, పద్మారావు నగర్ వైపు వాహనాలను మళ్లిస్తున్నట్లు చెప్పారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవా లని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## పెద్ది కుటుంబానికి పెద్దదిక్కుగా కేసీఆర్

### కుటుంబానికి రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం

### నేడు నల్లబెల్లికి బీఆర్ఎస్ అధినేత

హైదరాబాద్, ఆగస్టు 8 (వార్తా వేదిక సూర్య):

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి పార్టీ అండగా నిలవాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. కుటుంబానికి మొత్తం రూ.2.25 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించారు. పార్టీ సీనియర్లు, వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో చర్చించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో రూ.కోటి చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నారు. వృద్ధాప్యంలో ఉన్న ఆయన తల్లి అమృతమ్మ బాగోగుల కోసం మరో రూ.25 లక్షలను ఆమె పేరుతో బ్యాంకులో జమ చేయాలని కేసీఆర్ నిర్ణయించారు. దీంతో మొత్తం రూ.2.25 కోట్లను పెద్ది కుటుంబానికి పార్టీ తరఫున ఆర్థిక సహాయంగా అందించనున్నారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి నిబద్ధతతో పనిచేస్తూ, పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన పెద్ది సుదర్శన్‌రెడ్డి తన ముఖ్య అనుచరుడిగా కొనసాగారని కేసీఆర్ పేర్కొన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు పిల్లల భవిష్యత్తు, విద్య, కుటుంబ సంక్షేమానికి సంబంధించి పార్టీ నిరంతరం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ కార్యక్రమాలు పూర్తయిన అనంతరం వరంగల్ జిల్లా పార్టీ ముఖ్య నాయకులు సమావేశమై కుటుంబ సంక్షేమానికి సంబంధించిన తదుపరి చర్యలపై నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. పెద్ది కుటుంబానికి ఎల్లకాలం పార్టీ అండగా ఉంటుందని కేసీఆర్ పునరుద్ఘాటించినట్లు పేర్కొన్నారు.

**నేడు నల్లబెల్లికి కేసీఆర్**

పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేడు నర్సంపేట నియోజకవర్గంలోని పెద్ది సుదర్శన్‌రెడ్డి స్వగ్రామం నల్లబెల్లికి వెళ్లనున్నారు. ఇంటి పెద్దను కోల్పోయి విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి కష్టకాలంలో వారికి భరోసా కల్పించనున్నారు. అదే సందర్భంగా నర్సంపేట నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ది అభిమానులను కేసీఆర్ కలిసి ధైర్యం చెప్పనున్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇవ్వనున్నారు. పెద్ది కుటుంబానికి రూ.2.25 కోట్ల ఆర్థిక సహాయం ప్రకటించడంతో పాటు, స్వయంగా నేడు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు కేసీఆర్ నల్లబెల్లికి వెళ్లడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# 150 పోస్టులు.. పోటెత్తిన నిరుద్యోగులు

(మొదటి పేజీ తరువాయి)

రోడ్ల వెదకు వస్తే వారి పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. హైడ్రాలో కేవలం 150 డైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తే వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు తరలివచ్చారు. ఇది నిరుద్యోగుల తప్పా లేక ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన వి ప్రభుత్వం తప్పా అని అన్నారు. ఇంజినీరింగ్ చదివిన విద్యార్థులను ముఖ్యమంత్రి స్థాయిలో 'క్రిమినల్ వేస్ట్' అని అవమానించడం, ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులను అధికారులు దుర్భాషలాడటం చూస్తుంటే 'యథా రాజా.. తథా అధికారులు' అన్న సామెత గుర్తుకొస్తోంది. అధికారుల నోటివెంట ఇలాంటి మాటలు రావడం మరింత బాధాకరం. ఉద్యోగం కోసం వచ్చిన యువతను గౌరవంగా చూడాల్సిన అధికారులు వారినే అవమానిస్తే ఇక ఈ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తున్నట్టు అని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు నిజంగా భర్తీ చేసి ఉంటే.. ఈ రోజు 150 డైవర్ పోస్టుల కోసం వేలాది మంది నిరుద్యోగులు ఇలా క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చేదా అని అన్నారు. నీ రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్. నీ జాబ్ క్యాలెండర్ బోగస్. నిరుద్యోగులకు నువ్వు ఇచ్చిన హామీలు బోగస్. వి పాలనలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతలో నిరాశ పెరుగుతోంది. నోటిఫికేషన్లు సక్రమంగా రాకపోవడంతో పీజీ, పీహెచ్డీ వంటి ఉన్నత విద్య చదివిన యువత కూడా చిన్నచిన్న పోస్టుల కోసం పోటీ పడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులపై అనుచితంగా, అసభ్యంగా మాట్లాడిన అధికారులపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. వారిని అవమానించినందుకు విద్యార్థి, నిరుద్యోగలోకానికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి' అంటూ ఎక్స్‌లో హరీశ్ రావు పోస్ట్ చేశారు. హైడ్రాలో డైవర్ పోస్టుల భర్తీ సందర్భంగా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద జరిగిన ఘటనలపై హరీశ్ రావు 'ఎక్స్'వేదికగా స్పందించారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని.. ఉద్యోగాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు.

**నిరుద్యోగ యువతపై ఇంత కాఠిన్యమా: రాంచంద్రరావు**

సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగ యువతపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం తీవ్ర బాధాకరమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాహుల్ గాంధీ ఢిల్లీలో 'మొహబ్బత్ కి దుకాణ' అని గొప్పలు చెప్తూ, తెలంగాణలో మాత్రం ఉపాధి కోరిన యువతపై లాఠీలు ఝుళిపిస్తున్నారని విమర్శించారు. హైడ్రాలో కేవలం 150 ఖాళీల కోసం వేలాది మంది యువత తరలిరావడం రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ తీవ్రతకు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి సాక్ష్యమని రామచందర్ రావు అన్నారు. అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్, నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి, స్వయం ఉపాధికి రూ.10 లక్షల వడ్డీ లేని రుణాలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని గుర్తు చేశారు. అయితే రెండేళ్లు గడిచినా ఒక్క హామీనీ నెరవేర్చలేదని ఆయన మండిపడ్డారు. హామీలను నమ్మి ఓటేసిన యువతను రోడ్లపాలేసి, కనీసం ఆశతో వచ్చిన వారిపై పోలీసులతో దౌర్జన్యం చేయించడం అన్యాయమని రామచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ యువత ఆకాంక్షలపై అధికారంలోకి వచ్చారో, అదే యువత భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం అంధకారంలోకి నెట్టివేసిందని ఆరోపించారు. ఉద్యోగాల కోసం వచ్చిన అభ్యర్థులపై పోలీసుల ప్రయోగంపై కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు, యువతకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# క్షుద్ర రాజకీయాలు కాంగ్రెస్‌కే చెల్లు

(మొదటి పేజీ తరువాయి)

చూడలేదని ఆరోపించారు. నీళ్లు ఉన్నా కూడా రైతులను ఎండబెట్టే కాంగ్రెస్ సంస్కృతి బీఆరఎస్‌ది కాదని అన్నారు. కరెంటు ఉండి కూడా వ్యవసాయ దారుడికి 24 గంటల కరెంట్ ఇవ్వడం లేదు. ఏ సబ్ స్టేషన్‌కైనా రావడానికి మేము సిద్ధం. 24 గంటల కరెంట్ వస్తే ఇంకా ఎక్కడ ఉందో చెప్పాలి. కనీసం ఐదు, ఆరు సార్లు ప్రతిరోజూ కరెంట్ కోతలు అవుతున్నాయని విమర్శించారు. కోర్టులు చెప్పినా హైడ్రా విషయంలో రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిని ప్రజాస్వామిక వాదులు గుర్తించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక ఆలోచనా విధానాన్ని గుర్తించాలని, రేవంత్ రెడ్డి హిట్లర్ అని చెప్పుకున్నట్లే రాజ్యాంగ వ్యవస్థలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీఆరఎస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర లక్షల మందికి 58 జీవో ద్వారా పట్టాలు ఇచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క పట్టా అయినా ఇవ్వలేదని, పైగా వేలాది మంది ఇళ్లను కూలగొట్టిందని ఆరోపించారు. హైదరాబాద్ లోని 10,000 ఎకరాల విలువైన భూమి పారిశ్రామిక భూముల విషయంలో రేవంత్ రెడ్డి చేస్తున్న 5 లక్షల కోట్ల స్కామ్ పైన రాష్ట్ర ప్రజలను జాగృతం చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. హిల్ట్ పాలసీ ద్వారా రాష్ట్ర ప్రజల సొమ్మును ఏ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జేబులో వేసుకుంటుందో ప్రజలందరికీ అర్థమయ్యేలా లేఖల రూపంలో, ప్రజెంటేషన్‌ల రూపంలో ప్రజల ముందు ఉంచుతామన్నారు. రైతులపై రేవంత్‌రెడ్డికి కనీస పరిజ్ఞానం లేదని తెలిపారు. తాము డిమాండ్ చేస్తేగానీ పంపులు ఎందుకు ఆన్ చేయలేదని ప్రశ్నించారు. సీఎంకు ఎప్పుడు నీళ్లు ఎత్తిపోయాలో కూడా తెలియదని విమర్శించారు. హరీశ్‌రావు ఈ విషయంపై ప్రశ్నించినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. సీఎం రేవంత్ దృష్టిలో భూమి అంటే రియల్ ఎస్టేట్ అని ఎద్దేవా చేశారు.కేంద్రమైనా, రాష్ట్రమైనా నష్టం కలిగించేలా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదని కేటీఆర్ హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డు పెట్టుకొని తెలంగాణకు నీటి వాటాల్లో అన్యాయం చేస్తే, తెలంగాణ ఉద్యమానికి మించి మరొక ఆందోళన తెలంగాణలో వస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని నందినగర్‌లో విడియాతో కేటీఆర్ విడియాతో మాట్లాడారు. వచ్చేవారం జరిగే జీఆరఎంబీ సమావేశం ఎజెండా ఎందుకు అంగీకరించారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం ఎజెండా పూర్తిగా తెలంగాణ హక్కులను కాల రాస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ హక్కులను ఏ విధంగా కాపాడతారో రేవంత్, ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ వ్యతిరేకి ఆదిత్యనాథ్ దాస్ ని సలహాదారుగా పెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. తెలంగాణలో ఒక్క ఇంజనీర్ కూడా లేరా? ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చెప్పుచేతల్లోకి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది. చంద్రబాబు చెప్పు చేతల్లో రేవంత్ రెడ్డి నడుస్తున్నాడు. రేవంత్ రెడ్డికి సిగ్గుంటే ఆదిత్యనాథ్ దాస్ ని తొలగించాలని డిమాండ్ చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలతో కొట్లాడిన తెలంగాణలో మరోసారి నీళ్ల దోపిడీకి తెలంగాణ గురవుతున్నదని, ఇదే జరిగితే కచ్చితంగా బీఆరఎస్ మరోసారి నీళ్ల కోసం ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు ఉంటే ఈ సమావేశాన్ని బహిష్కరించాలని సూచించారు. నార్లాపూర్‌ను ముట్టడించి పంపులను ఆన్ చేస్తామని బీఆరఎస్ హెచ్చరికలకు ప్రభుత్వం దిగివచ్చి పంపులని ఆన్ చేసిందని వెల్లడించారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డికి పాలమూరు నీళ్లు ఇచ్చే సోయి లేదు. వర్షాలు పడి పక్క రాష్ట్రం నీళ్లు ఎత్తి పోసుకుంటే ముఖ్యమంత్రికి పట్టింపు లేదు. ప్రధాన ప్రతిపక్షం ముళ్లు కట్టెతో పొడిస్తేనే ఈ ప్రభుత్వం స్పందిస్తుంది లేదంటే నిద్రపోతున్నదని పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్‌పై బీజేపీ దృష్టి

హైదరాబాద్, ఆగస్టు 8 (వార్తా వేదిక సూర్య):

తెలంగాణలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) రెండో విడత ప్రక్రియపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్ఐఆర్ రాష్ట్ర కన్వీనర్ వేముల అశోక్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్ఐఆర్ ఫేజ్–2 వర్క్‌షాప్‌లో రాంచందర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో మొదటి విడతను సమర్థవంతంగా పూర్తి చేసిన పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలను ఆయన అభినందించారు. రెండో విడతలో కీలకమైన పనులకు ఆగస్టు 10 వరకు మాత్రమే గడువు ఉన్నందున అర్హులైన ప్రతి ఒక్కరితో ఫారమ్–6 ద్వారా కొత్త ఓటు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఆగస్టు 7న విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రతి బూత్ అధ్యక్షుడు, బీఎల్ఏ–1, బీఎల్ఏ–2లు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అర్హులైన ఓట్లు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించడంతో పాటు నకిలీ, మరణించిన, ఇతర ప్రాంతాలకు తరలిపోయిన ఓట్లను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు. ఫారమ్–7 ద్వారా ఓట్ల తొలగింపు, ఫారమ్–8 ద్వారా వివరాల సవరణలను సమర్థవంతంగా చేపట్టాలని, ఎన్నికల అధికారుల నుంచి వచ్చే నోటీసులకు తగిన ఆధారాలతో సమాధానాలు ఇవ్వాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా బీఎల్ఏలు క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. రాబోయే జీహెచ్ఎంసీ, స్థానిక సంస్థలు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ప్రస్తుత ఓటర్ల జాబితానే కీలక ఆధారం కానున్నందున పార్టీ శ్రేణులు పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ అనేది కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రక్రియ కాదని, రాజ్యాంగబద్ధంగా ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జరుగుతున్న ప్రక్రియ అని రాంచందర్‌రావు పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలోని అనర్హమైన ఓట్లను తొలగించడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి వివరాలను సరిదిద్దడం, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంలపై రాంచందర్‌రావు తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో 'ఫ్యామిలీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్' పేరుతో సరైన గుర్తింపు పత్రాలు లేని అక్రమ వలసదారులకు ఓటు హక్కు కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ ఆరోపణలపై సంబంధిత పార్టీల నుంచి స్పందన వెలువడలేదు. ప్రతి బూత్‌లోని ఓటర్ల జాబితాను పరిశీలించడంతో పాటు గేటెడ్ కమ్యూనిటీలు, ఓటర్లకు సౌకర్యంగా ఉండే ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాల కేటాయింపుపై కూడా బీఎల్ఏలు దృష్టి పెట్టాలని సూచించారు. హైదరాబాద్–రంగారెడ్డి–మహబూబ్‌నగర్, వరంగల్– ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని 2025 నవంబర్ 1కి ముందు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హులైన పట్ట భద్రుల వివరాలను సేకరించి ఓటు నమోదు ప్రక్రి యను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ వర్క్‌షాప్‌లో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్ఐఆర్ రాష్ట్ర కన్వీనర్ వేముల అశోక్, ఎస్ఐఆర్ నిర్వాహకులు శశిధర్‌రెడ్డి, ఆంటోనీ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీఎల్ఏ–1, బీఎల్ఏ–2లు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ప్రత్యేక మాన్సూన్ డ్రైవ్

- బోనాల వేడుకలకు పట్టు వస్త్రాల సమర్పణ
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక సమీక్ష
- బీసీ సంక్షేమం, ఆత్మగౌరవ భవనాలపై కీలక చర్చ

హైదరాబాద్, ఆగస్టు 8 (వార్తా వేదిక సూర్య):

హైదరాబాద్ నగరంలో దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను అరికట్టేందుకు ప్రత్యేక మాన్సూన్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆగస్టు 11 నుంచి 21 వరకు జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించే సమాచార, విద్య, ప్రచార కార్యక్రమాన్ని మంత్రి మినిస్టర్ క్వార్టర్స్‌లో ప్రారంభించారు. దోమల నివారణకు ప్రతి శుక్రవారం 'ఫ్రైడే–డ్రైడే' కార్యక్రమాన్ని నిర్వహించాలని మంత్రి సూచించారు. ఇళ్లలో, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడటం, దోమల లార్వాలు వృద్ధి చెందే ప్రాంతాలను గుర్తించి లార్వా నియంత్రణ చర్యలు చేపట్టడం, జీహెచ్ఎంసీ పరిధిలో విస్తృతంగా పొగమందు పిచికారీ చేయడం, కరపత్రాల ద్వారా అవగాహన కల్పించడం, పాఠశాలల్లో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలతో నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించాలని ప్రజలకు సూచించారు.

**వ్యాధుల కంటే ముందస్తు జాగ్రత్తలే మేలు**

ప్రజలు స్వీయ బాధ్యతతో ఇళ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పొన్నం ప్రభాకర్ కోరారు. డెంగ్యూ తదితర వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడమే ఉత్తమమని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. జీహెచ్ఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.అమర్ సింగ్ నాయక్ మాట్లాడుతూ.. ఇంటింటికీ వెళ్లి దోమల నియంత్రణ, డెంగ్యూ, టైఫాయిడ్, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు.

**అమ్మవారి ఆలయాల్లో పట్టు వస్త్రాల సమర్పణ**

ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లోని ప్రముఖ అమ్మవారి ఆలయాల్లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. వివిధ ఆలయాల్లో ప్రభుత్వ ప్రతినిధులుగా మంత్రులు, శాసనసభ, శాసనమండలి ప్రముఖులు, ప్రభుత్వ సలహాదారులు, ప్రజాప్రతినిధులు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఉప్పుగూడ శ్రీ మహంకాళి ఆలయంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మీరాలం మండి శ్రీ మహంకాళి ఆలయంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి ఆలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో దామోదర రాజనర్సింహ, సుల్తాన్ షాహి బంగారు మైసమ్మ ఆలయంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, హరిబౌలి అక్కన్న మాదన్న ఆలయంలో దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అంబర్‌పేట మహంకాళి ఆలయంలో సీతక్క, సబ్జీ మండి నల్ల పోచమ్మ ఆలయంలో తుమ్మల నాగేశ్వరరావు, రాంబక్షబండ బంగారు మైసమ్మ ఆలయంలో జూపల్లి కృష్ణారావు, భేలా ముత్యాలమ్మ ఆలయంలో గడ్డం వివేక్ వెంకటస్వామి, సుల్తాన్‌షాహి జగదాంబ ఆలయంలో అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొంటారు. అలాగే గౌలిపుర మహంకాళి ఆలయంలో వాకిటి శ్రీహరి, హరిబౌలి నల్ల పోచమ్మ ఆలయంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, హరిబౌలి బంగారు మైసమ్మ ఆలయంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, బోయిగూడ బంగారు మైసమ్మ ఆలయంలో కె.కేశవరావు, అద్దంకి దయాకర్, నాచారం మహంకాళి సమేత మహంకాళేశ్వర ఆలయంలో పి.సుదర్శన్‌రెడ్డి, గౌలిగూడ మహంకాళి ఆలయంలో హర్కర వేణుగోపాల్‌రావు పాల్గొంటారు.

## జలధార–జలహారతి నిరంతరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభావం ఉండే అవకాశాలు ఉన్నాయని సీఎం అభిప్రాయపడ్డారు. ఏపీలోని వివిధ బేసిన్లలో ప్రస్తుతం 563.05 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. గతేడాది ఇదే సమయానికి 825.67 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. ఆగస్టు నుంచి భూగర్భ జలమట్టాలు మరింత పడిపోయే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తాగునీ టి నిల్వలు, సరఫరాపై పక్కా ప్రణాళిక రూపొందించాలని సీఎం మార్గనిర్దేశర చేశారు. వెలుగోడు, గోరకల్లు, అవుకు, జీడిపల్లి, చెర్లోపల్లి రిజర్వాయర్లలో తాగునీటిని నిల్వ చేయా లని సూచించారు. నాగార్జునసాగర్ కాలువల ద్వారా వివిధ జిల్లాలకు తాగునీటి కేటాయింపులు సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. అందుబాటులోకి వచ్చిన నీటిని ఒడిసి పట్టుకోవాలని సూచించారు. ఆయా ప్రాజెక్టుల్లోకి వస్తున్న నీటిని సమర్థంగా వినియోగించి రిజర్వాయర్లు నిం పాలని మార్గనిర్దేశర చేశారు. తాగునీటి వసతి లేని ప్రాంతాల ను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాలకు నీటి సరఫరా కోసం ట్యాంకర్లను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. వ ర్షాభావ పరిస్థితుల్లోనూ సాగులో ఉన్న పంటలను కాపాడాల ని సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని ప్రాధాన్యం మేరకు వినియోగించాలని మార్గనిర్దేశర చేశారు. తక్కువ నీటి వినియోగంతో సాగు చేసే పంటలను భవిష్యత్తులో ప్రోత్సహిం చాలని సూచించారు. వర్షాభావంతో పశుగ్రాసం కొరత రా కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పశువు లకు మేత, నీటి లభ్యతను ముందుగానే నిర్ధారించాలని పేర్కొ న్నారు. అవసరమైన ప్రాంతాల్లో గోకులాలను సిద్ధం చేయాల ని సూచించారు. పశుసంపద రక్షణకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. నీటి వనరుల సంరక్షణ నిరంతరం కొనసాగాలని సీఎం తెలిపారు. చాలాకా లంగా నీటి లభ్యత లేని చెరువులు, కాల్వలను గుర్తించి నీరు అందించాలని సూచించారు. అదనపు నీరు ఉన్న ప్రాంతాల నుంచి కొరత ఉన్న ప్రాంతాలకు మైక్రో బేసిన్ అనుసంధాన అ వకాశాలను పరిశీలించాలని తెలిపారు. జలధార ' జలహారతి కింద 82,865 పనులు గుర్తించామని.. 79,826 పనులు పూ ర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. జలధార ' జలహారతి కింద రూ.3,409.35 కోట్ల పనులు మంజూరు చేసినట్లు వెల్లడించా రు. చెరువులు, ఫీడర్ ఛానళ్లు, ఫార్మ్ పాండ్లు, ట్రెంచ్‌ల తవ్వ కం పనులు చేపట్టినట్లు అధికారులు వివరించారు. ముందస్తు ప్రణాళికతో పనిచేస్తే భవిష్యత్తు నీటి సమస్యలను సమర్థంగా ఎదుర్కోవచ్చని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే 33 వేల ఎకరాల్లో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేశారని, ఈ విస్తీర్ణాన్ని లక్షన్నర ఎకరాలకు పెంచేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. రెండు పంటలు వరి సాగు చేయడం వల్ల భూములు భవిష్యత్తులో సారం కోల్పోయే ప్రమాదం ఉందని, అధికంగా ఎరువులు వినియోగించడం, నిరంతరం వరి సాగు చేయడం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందని రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కూరగాయలు, ఉద్యాన పంటలు, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాకు అవసరమైన 5 వేల స్ప్రింక్లర్ యూనిట్లను మంజూరు చేయించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. నల్లగొండ జిల్లాకు శాశ్వతంగా సాగునీరు అందించే ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను 2028 ఆగస్టు నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. ఏఎంఆర్‌పీ, ఎస్ఎల్‌బీసీ, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టుల ద్వారా జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యమన్నారు. ఎస్ఎల్‌బీసీ పనులకు అవసరమైన నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లాలో సుమారు 9 వేల ట్రాన్స్‌ఫార్మర్లపై ఉన్న అధిక భారాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన విద్యుత్ సామగ్రిని ముఖ్యమంత్రితో మాట్లాడి సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. విద్యుత్ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వర్షపాతాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించాలని మంత్రి సూచించారు. పడిన ప్రతి వాననీటి చుక్కను ఒడిసిపట్టేలా చర్యలు చేపట్టాలని, భూగర్భ జలాలను పెంచే మార్గాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. జలసిరి కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకోవాలని, ఫార్మ్‌పాండ్ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మున్సిపాలిటీల పరిధిలో ఇంటి నిర్మాణ అనుమతులకు ఇంకుడు గుంతలను తప్పనిసరి చేయడంతో పాటు పైకప్పు వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలను ప్రోత్సహించాలని తెలిపారు. వాల్టా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గిపోవడంతో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేవన్నారు. రానున్న రోజుల్లో పై నుంచి సాగునీరు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు చేపట్టాల్సిన పంటలు, తాగునీరు, ఇతర అవసరాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సెప్టెంబర్‌లో కూడా ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశాల నేపథ్యంలో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆగస్టు 15 వరకు మాత్రమే ఆరుతడి పంటలు వేసుకునే అవకాశం ఉన్నందున వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రైతులను చైతన్యపరచాలని కలెక్టర్ కోరారు. మున్సిపాలిటీల్లో పైకప్పు వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలను ప్రోత్సహించాలని సూచించారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ ఎల్‌నినో కారణంగా రానున్న రోజుల్లో సాగునీటి ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం ఉందని, పంటల మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులను ఆరుతడి పంటల వైపు మళ్లించాలని కోరారు. కష్టకాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి రైతులకు అండగా నిలవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇకపై జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు ధైర్యం కల్పిస్తూ ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించేలా క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేయాలని సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా నీటిపారుదల శాఖ సీఈ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాలోని ప్రాజెక్టులు, భూగర్భ జలాలు, వ్యవసాయం, ఉద్యాన పంటలు, విద్యుత్ పరిస్థితులు, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై అధికారులు మంత్రికి వివరించారు.



# రంగారెడ్డి



## ఓటర్ల సవరణపై రాజకీయ పార్టీలతో జిల్లా కలెక్టర్ సమావేశం

**రాజేంద్రనగర్, ఆగస్టు 08 ( వార్త వేదిక సూర్య ) :**
ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణ) ప్రక్రియపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధ్యక్షతన శనివారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల సవరణ ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్ వివరించారు. ఓటర్ల సవరణ ప్రక్రియ ఈ నెల 10వ తేదీతో ముగుస్తుందని, అనంతరం 17వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల కానుందని తెలిపారు. అలాగే 18వ తేదీ నుంచి కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తప్పుల సవరణలకు నెలరోజుల పాటు అవకాశం ఉంటుందని వెల్లడించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటర్ల జాబితాలో తమ పేరు, వివరాలను పరిశీలించు కోవాలని సూచించారు.ఖ

## బోనాల ఉత్సవాలకు పటిష్ట భద్రత కల్పించాలి : మాజీ వార్డ్ మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్తా, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

**రాజేంద్రనగర్, ఆగస్టు 08 ( వార్త వేదిక సూర్య ) :**



బోనాల పండుగను పురస్కరించుకుని బాబుల్ రెడ్డి నగర్‌లో ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు మాజీ వార్డు సభ్యుడు సోమ శ్రీనివాస్ గుప్తా, మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ తెలిపారు. ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని మైలార్ దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాస్‌ను వారు కోరారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కమిటీ సభ్యులు కలిసి విజ్ఞప్తి చేశారు.

## బాచుపల్లిలో రూ.20 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం

**హెచ్ఎండిఏ నిధులతో అభివృద్ధి పనులు - సర్పంచ్ సబితా యుగంధర్ రెడ్డి**

**మహేశ్వరం ఆగస్టు 8 వార్త వేదిక సూర్య**



మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బాచుపల్లి:గ్రామ అభివృద్ధిలో భాగంగా బాచుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో హెచ్ఎండీఏ నిధులతో రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.సర్పంచ్ కొంతం సబితా యుగంధర్ రెడ్డి, ఆధ్వర్యంలో పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి పరిపాలనా అనుమతులు మంజూరు చేసినందుకు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కె.ఎల్.ఆర్. కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని కొనియాడారు.గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, దశలవారీగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని సర్పంచ్ హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సహకారంతో బాచుపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని, “20 లక్షల హెచ్ఎండిఏ నిధులతో గ్రామ అభివృద్ధి నా లక్ష్యం” అని పేర్కొన్నారు.కార్యక్రమం సర్పంచ్ కొంతం సబితా యుగేందర్ రెడ్డి,

ఉప సర్పంచ్ నరేష్, పాలకవర్గ సభ్యులు సి.హెచ్. కృష్ణ, డి. నర్సింహ, ఏ. రాజు, ఈ. మానస, ఈ. ప్రమీల, ఈ. అనిత, ఎం. శాంతమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం. శ్రీశైలం, ఎం. విజయ్, వై. రాఘవేందర్, ఓ. కృష్ణ, డి. కనకాచారి, నవీన్, సుధాకర్, శ్రీశైలం రాజశేఖర్, ఈ. శంకరయ్య, కె. అంజయ్య, గ్రామస్తులు యాదగిరి గౌడ్, కె. మహేష్, పి. మహేందర్, అనిల్, కిరణ్ రాజు, సంతు రాములు తదితర గ్రామ పెద్దలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# బోనాలు.. తెలంగాణ సంస్కృతికి జీవనాడి




**- భక్తి, సంప్రదాయం, జానపద వైభవం కలిసిన మహోత్సవం**

**రాజేంద్రనగర్, ఆగస్టు 08 ( వార్త వేదిక సూర్య ) :**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల మహోత్సవాలు ప్రతి ఏడాది ఆషాఢ, శ్రావణ మాసాల్లో రాష్ట్రవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతున్నాయి. గ్రామదేవతలను ఆరాధిస్తూ ప్రజల సుఖశాంతులు, ఆరోగ్యం, పాడిపంటల సమృద్ధి కోసం అమ్మవారికి బోనం సమర్పించడం ఈ పండుగ ప్రధాన విశిష్టత.

“బోనం” అంటే భోజనం లేదా నైవేద్యం. కొత్త కుండలో బియ్యం, పాలు, బెల్లంతో అన్నం వండి, పసుపు, కుంకుమలతో అలంకరించి, వేపాకులు కట్టి, దీపం వెలిగించి అమ్మవారికి సమర్పిస్తారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో తలపై బోనం మోసుకుని డప్పుల మోతలు, భక్తి గీతాల మధ్య ఆలయాలకు ఊరేగింపుగా చేరడం బోనాల ప్రత్యేక ఆకర్షణ.చారిత్రక ఆధారాల ప్రకారం 1813 ప్రాంతంలో హైదరాబాద్‌లో అంటువ్యాధులు ప్రబలిన సమయంలో ప్రజలు ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ప్రార్థించి, వ్యాధులు తగ్గితే ప్రతి ఏడాది బోనం సమర్పిస్తామని మొక్కుకున్నట్లు చెబుతారు. అనంతరం వ్యాధులు తగ్గడంతో ఈ ఆచారం సంప్రదాయంగా కొనసాగి నేటి బోనాల మహోత్సవంగా రూపుదిద్దుకుంది. ఆషాఢ మాసం తొలి ఆదివారం గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆలయంలో బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయి. రెండో ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో, మూడో ఆదివారం హైదరాబాద్ లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయంతో పాటు నగరంలోని అనేక అమ్మవారి దేవాలయాల్లో ఘనంగా బోనాలు నిర్వహిస్తారు. అనంతరం నగర శివారు ప్రాంతాలు, ఇతర ప్రాంతాల్లో కూడా ఉత్సవాలు కొనసాగుతాయి. తెలంగాణలోని అనేక గ్రామాలు, పట్టణాల్లో స్థానిక ఆచారాలను అనుసరించి శ్రావణ మాసంలో కూడా బోనాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. బోనాల సందర్భంగా పోతురాజు వీరనృత్యాలు, ఘటం ఊరేగింపులు, రంగం, శివసత్తుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలు, ఒగ్గు కథలు, జానపద కళారూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి. అమ్మవారి సోదరుడిగా భావించే పోతురాజు చేసే నృత్యం బోనాల ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. అలాగే ఘటం ఊరేగింపు, రంగం కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తాయి.బోనాలు కేవలం మతపరమైన పండుగ మాత్రమే కాదు. తెలంగాణ ప్రజల ఐక్యత, భక్తి, సంస్కృతి, జానపద కళలు, సామాజిక సామరస్యానికి ప్రతీకగా నిలిచిన మహోత్సవం.

ఈ సందర్భంగా ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించబడుతాయి.బోనాల మహోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, పోలీసు, దేవాదాయ శాఖలు ప్రత్యేక భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్య సేవలు తదితర ఏర్పాట్లు చేపడుతున్నాయి. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన బోనాల పండుగ భక్తి, సంప్రదాయం, సంస్కృతి, జానపద కళల సమ్మేళనంగా ప్రతి ఏడాది లక్షలాది మంది భక్తులను ఆకర్షిస్తూ రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటుతోంది

# భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ

**ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్**

**సికింద్రాబాద్, ఆగస్టు 08(వార్త వేదిక సూర్య)**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను రాష్ట్ర ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ తెలిపారు. మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ...బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు మాత్రమే కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తోంది. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి అలంకరించిన బోనాలను తలపై మోసుకుని అమ్మవారికి సమర్పించడం పండుగలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. డప్పుల మోతలు, పోతురాజుల విన్యాసాలు, శక్తి స్వరూపిణి అమ్మవారి నామస్మరణతో ఆలయాలు, వీధులు భక్తి వాతావరణంతో మార్మోగుతున్నాయి. ఈ పవిత్రమైన బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. మహంకాళి అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సంతోషం, ఐశ్వర్యం వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా అమ్మవారి కృపతో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు.

# వికలాంగులకు ‘కృత్రిమ’ చేయూత



**- మణికొండలో 25 మందికి కృత్రిమ అవయవాల అమరిక.. 150 మందికి భోజన వసతి**

**రాజేంద్రనగర్, ఆగస్టు 08 ( వార్త వేదిక సూర్య ) :**
వికలాంగుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపేందుకు మణికొండలో మానవతా కార్యక్రమం నిర్వహించారు. భారత్ వికాస్ పరిషత్, సీనియర్ సిటిజన్ సొసైటీ ఆఫ్ మణికొండ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 25 మంది వికలాంగులకు కృత్రిమ అవయవాలను అమర్చారు. అనంతరం సుమారు 150 మందికి భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ సొసైటీ ఆఫ్ మణికొండ జనరల్ సెక్రటరీ రఘు సతీష్ కుమార్ మాట్లాడుతూ, వికలాంగులకు కృత్రిమ అవయవాలు అందించడం కేవలం పరికరాలు ఇవ్వడం కాదని, వారికి మళ్లీ నడిచే అవకాశం, ఆత్మవిశ్వాసం కల్పించడమని అన్నారు. రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొడకండ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, శారీరక వైకల్యం ఉన్నప్పటికీ ధైర్యం, పట్టుదల, ప్రతిభను ఎవరూ అడ్డుకోలేరన్నారు. వైకల్యం ఒక వ్యక్తి సామర్థ్యానికి కొలమానం కాదని పేర్కొన్నారు. మణికొండ బీజేపీ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి మాట్లాడుతూ, వికలాంగులను జాలితో కాకుండా గౌరవంతో చూడాలని సూచించారు. వారికి విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సమాజం ముందుకు రావాలని కోరారు. రంగారెడ్డి జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ ఇందిరా రెడ్డి మాట్లాడుతూ, చిన్న సహాయం, అవసరమైన సమాచారం, ఉద్యోగ అవకాశం లేదా వారి ప్రతిభకు ప్రోత్సాహం అందించడం ద్వారా వికలాంగుల జీవితాల్లో పెద్ద మార్పు తీసుకురావచ్చన్నారు.

కృత్రిమ అవయవాలు పొందిన వారు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని రఘు సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. వికలాంగులు సమాజానికి భారమేమీ కాదని, సమాజంలో సమాన భాగస్వాములని అన్నారు. భారత్ వికాస్ ట్రస్ట్ సహకారంతో, సీనియర్ సిటిజన్ సభ్యులు సమకూర్చిన నిధులతో 25 మంది వికలాంగులకు కృత్రిమ అవయవాలను అమర్చారు. కార్యక్రమం అనంతరం సుమారు 150 మందికి భోజన వసతి కల్పించారు. వికలాంగుడికి చేయూతనివ్వడం అంటే కేవలం అతని అడుగులకు బలం ఇవ్వడం కాదు.. అతని జీవితానికి దిశ చూపడం” అని రఘు సతీష్ కుమార్ అన్నారు.కార్యక్రమంలో బీవీపీ రీజనల్ జాయింట్ సెక్రటరీ నాగరాజు, సంపర్క్ కన్వీనర్ సదాశివ రెడ్డి, కార్యదర్శి వినోద్, బీరప్ప, సిద్ధప్ప, రాజేష్, మధు, వెంకటాచారి, శివకుమార్, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు ప్రభుజీ, మహిళా సంపర్క్ సత్యవతి, కమల కుమారి, హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.



## బోనాల ఏర్పాట్ల పనులను పరిశీలించిన అధ్యక్షులు - కొండ కిషోర్ గౌడ్

**సికింద్రాబాద్, ఆగస్టు 08(వార్త వేదిక సూర్య)**
ఆషాఢ మాసం సందర్భంగా అంబానగర్ అధ్యక్షులు కొండ కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో జరగబోయే బోనాల ఏర్పాట్ల పనులను పలువురు శ్రేణులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొండ కిషోర్ గౌడ్ మాట్లాడుతూ... స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజీపడకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ మంద జగన్, వల్లపు నరసింహ, జనరల్ సెక్రెటరీ వినోద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ మంద మురళి, రాంబతిని నర్సింగరావు, జాయింట్ సెక్రెటరీ గబ్బెట రాజు, ఆర్గనైజర్ వల్లపు మురళి, శ్రీనివాస్ చారి, ఆమంచ మార్కండేయ రాజేష్ గౌడ్, రచ్చ శంకరయ్య, మురళి, రాజేష్ గౌడ్, శ్రీనివాస్, ఉదయ్ గౌడ్, వల్లపు కృష్ణమూర్తి, గబ్బెట వెంకటేష్, మంద వెంకట స్వామి, ఆడెపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షానికి ఒక న్యాయం... అధికార పక్షానికి ఒక న్యాయమా?

**- ఎస్. వెంకటేష్, కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు**

**రాజేంద్రనగర్, ఆగస్టు 08 ( వార్త వేదిక సూర్య ) :**





రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలను జీహెచ్ఎంసీ అధికారులు తొలగించడంపై కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్లెక్సీలను తొలగించినంత మాత్రాన బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డికి ప్రజాదరణ తగ్గదని బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నాయి. పైస్థాయి పెద్దల ఆదేశాల మేరకే ఫ్లెక్సీలను తొలగించామని అధికారులు, పోలీసులు చెబుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి చెందిన అనధికార ఫ్లెక్సీలను తొలగించకుండా కేవలం బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలనే ఎందుకు తొలగిస్తున్నారని ప్రశ్నించారు. గతంలో కూడా ఇదే విధంగా బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను జీహెచ్ఎంసీ అధికారులు తొలగించారని, అదే సమయంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన అనధికార ఫ్లెక్సీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు.

కేవలం బీఆర్ఎస్ పార్టీ అంటేనే మీకు భయమా? అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదు. ప్రతిపక్ష పార్టీపై ఒక న్యాయం, అధికార పక్షానికి మరో న్యాయం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అని వెంకటేష్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని తొలగించడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో అన్ని రాజకీయ పార్టీలకు సమాన న్యాయం ఉండాలని, నిబంధనలు అందరికీ ఒకే విధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## మహేశ్వరంలో కోటమైసమ్మ ఆలయ పునర్నిర్మాణానికి గ్రామ సర్పంచ్ నవీన్ కు లక్ష రూపాయలు విరాళం అందజేసిన పెద్దమ్మ పెంటయ్య కుటుంబం సభ్యులు

**మహేశ్వరం ఆగస్టు 8 వార్త వేదిక సూర్య**



మహేశ్వరం గ్రామ ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీక అయిన మహేశ్వరం గడికోట కోటమైసమ్మ ఆలయ పునర్నిర్మాణానికి పెద్దమ్మ పెంటయ్య, వారి కుటుంబ సభ్యులు ?1,00,116/- విరాళంగా అందజేశారు.

ఈ మొత్తాన్ని గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ కి వారు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా పెద్దమ్మ పెంటయ్య మాట్లాడుతూ, గడికోట మైసమ్మ ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ ఆలయ అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు:

గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జోరుల రమేష్, కట్నం పర్వతాలు, కటికల శ్రీనివాస్, దుద్దు కృష్ణ, అవులకడి శ్రీశైలం, , పాల్గొన్నారు,

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 81
ఆదివారం
09 ఆగస్టు 2026



# రాష్ట్ర ప్రజలందరికి బోనాల పండుగ శుభాకాంక్షలు

## బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

సికింద్రాబాద్, ఆగస్టు 08(వార్త వేదిక సూర్య)

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరికి బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు బోనాల పండుగ ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తుందని, తరతరాలుగా వస్తున్న ఈ ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అమ్మవారికి బోనం సమర్పించి కుటుంబ సభ్యుల ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖశాంతులు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని భక్తులు పేర్కొన్నారు. అదేవిధంగా అమ్మవారి కృపతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని, రైతులు సంతోషంగా ఉండాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ :

## ఎంపిపిఎస్ ఆర్కేపురం ఎస్జీటి - సయ్యద్ రూహి

సికింద్రాబాద్, ఆగస్టు 08(వార్త వేదిక సూర్య)



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టియుటిఎఫ్) రాష్ట్ర మహిళ సంయుక్త కార్యదర్శి, ఎంపిపిఎస్ ఆర్కేపురం ఎస్జీటి సయ్యద్ రూహి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అమ్మవారి కృపాకటాక్షాలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా బోనాల పండుగ సందర్భంగా భక్తులు ఆలయాలకు వెళ్లే సమయంలో ప్రభుత్వం, ఆలయ నిర్వాహకులు సూచించిన భద్రతా నిబంధనలు పాటిస్తూ పండుగను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.

# కాటేదాన్, మైలర్ దేవ్‌పల్లి ప్రజలకు ఉప్పుమూరి విజయ్ కుమార్ బోనాల శుభాకాంక్షలు

రాజేంద్రనగర్, ఆగస్టు 08 ( వార్త వేదిక సూర్య ) :



అత్తాపూర్ సర్కిల్ కాటేదాన్, మైలర్ దేవ్‌పల్లి డివిజన్ ప్రజలకు టీడీపీ డివిజన్ నాయకుడు ఉప్పుమూరి విజయ్ కుమార్ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, ఆనందం, సుఖసంపదలు వెల్లివిరియాలని కోరుకున్నారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ఉప్పుమూరి విజయ్ కుమార్ కోరారు.

# కూకట్‌పల్లి అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి పనిచేయాలి



## ఎన్నికల సమయంలో రాజకీయంగా పోరాడుదాం

## టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్

కూకట్‌పల్లి, అగస్ట్ 08 (వార్త వేదిక సూర్య) :

కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయంగా పోరాడదామని, ప్రస్తుతం కూకట్‌పల్లి అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేద్దామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు తాను కోరినట్లు తెలిపారు. కూకట్‌పల్లి వసంత్‌నగర్ డివిజన్‌లోని ఎస్ ఎం ఆర్, విశ్వంభర కాలనీల్లో నియోజకవర్గ నాయకులు మాకినేని యాక నారాయణ వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాదయాత్రకు బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పాదయాత్రలో కాలనీ వాసులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ కాలనీల్లో పర్యటిస్తూ ప్రజలను పేరుపేరునా పలకరించి, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతులు తదితర సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**కూకట్‌పల్లి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత**

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ జేఎన్టీయూ సమీపంలో స్కైవాక్, గోపాల్‌నగర్--మంజీరా రోడ్ అభివృద్ధి పనుల గురించి ప్రస్తావించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మైసమ్మ చెరువు, కాముని చెరువు, సున్నం చెరువు, ఐడియల్ చెరువులను హైడ్రా సహకారంతో ఆక్రమణల నుంచి విముక్తి కల్పించి, వాటిని అభివృద్ధి చేసి సుందరీకరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారంపై సిఎంసీ కమిషనర్ సృజన ని కలిసి చర్చించానని, సమస్యలపై ఆమె సానుకూలంగా స్పందించారని అన్నారు. ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయించి, తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు బండి రమేష్ తెలిపారు. కూకట్‌పల్లి అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి పనిచేయాలి. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయంగా పోరాడుదాం.. కానీ ప్రజల సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి విషయంలో కలిసి ముందుకు సాగుదాం" అని బండి రమేష్ స్పష్టం చేశారు. వసంత్‌నగర్ ప్రాంత ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించిన యాక నారాయణ వినోద్ నిర్వాహకులను బండి రమేష్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ బాబు, సాయిబాబు చౌదరి, రంగమోహన్, చవ్వ శ్రీనివాస్, మాధవరెడ్డి, శివరామకృష్ణ, నవీన్, గోపాల్ చౌదరి, రమణ, వాసు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## 1.83 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 8 (వార్త వేదిక సూర్య)



దుండిగల్ సర్కిల్ పరిధిలోని గండి మైసమ్మలో ఉన్న రాజరాజేశ్వర కాలనీ లో రూ.90 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం, రూ.63 లక్షలతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.

అదేవిధంగా శ్రీనివాస్ నగర్ కాలనీలో రూ.30 లక్షలతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, మొత్తంగా రూ.1.83 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు నిధులు కోరిన వెంటనే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడానికి కృషి చేసిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందని శ్రీశైలం గౌడ్ గారు పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్ తదితర పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం కలుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి గారు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి గారు, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ ముత్యం రెడ్డి, యాదవ రెడ్డి, దుండిగల్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, సదానందం, తిరుపతి రెడ్డి మరియు స్థానిక కాలనీల అధ్యక్షులు రాజిరెడ్డి, మోహన్ రెడ్డి లతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోనాలు.. తెలంగాణ సంస్కృతికి జీవనాడి

## - భక్తి, సంప్రదాయం, జానపద వైభవం కలిసిన మహోత్సవం

మొయినాబాద్ మున్సిపాలిటీ, ఆగస్టు 08 ( వార్త వేదిక సూర్య ) :



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ఈ నిలిచిన బోనాల మహోత్సవాలు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గరుగురాజు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆషాఢ, శ్రావణ మాసాల్లో రాష్ట్రవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతున్నాయి. గ్రామదేవతలను ఆరాధిస్తూ ప్రజల సుఖశాంతులు, ఆరోగ్యం, పాడిపంటల సమృద్ధి కోసం అమ్మవారికి బోనం సమర్పించడం ఈ పండుగ ప్రధాన విశిష్టత."బోనం" అంటే భోజనం లేదా నైవేద్యం. కొత్త కుండలో బియ్యం, పాలు, బెల్లంతో అన్నం వండి, పసుపు, కుంకుమలతో అలంకరించి, వేపాకులు కట్టి, దీపం వెలిగించి అమ్మవారికి సమర్పిస్తారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో తలపై బోనం మోసుకుని డప్పుల మోతలు, పోతురాజుల విన్యాసం, భక్తి గీతాల మధ్య ఆలయాలకు ఊరేగింపుగా చేరడం బోనాల ప్రత్యేక ఆకర్షణ.చారిత్రక ఆధారాల ప్రకారం 1813 ప్రాంతంలో హైదరాబాద్‌లో అంటువ్యాధులు ప్రబలిన సమయంలో ప్రజలు ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ప్రార్థించి, వ్యాధులు తగ్గితే ప్రతి ఏడాది బోనం సమర్పిస్తామని మొక్కుకున్నట్లు చెబుతారు. అనంతరం వ్యాధులు తగ్గడంతో ఈ ఆచారం సంప్రదాయంగా కొనసాగి నేటి బోనాల మహోత్సవంగా రూపుదిద్దుతుందని ఆయన అన్నారు . ఆషాఢ మాసం తొలి ఆదివారం గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆలయంలో బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయి. రెండో ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో, మూడో ఆదివారం హైదరాబాద్ లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయంతో పాటు నగరంలోని అనేక అమ్మవారి దేవాలయాల్లో ఘనంగా బోనాలు నిర్వహిస్తారు. అనంతరం నగర శివారు ప్రాంతాలు, ఇతర ప్రాంతాల్లో కూడా ఉత్సవాలు కొనసాగుతాయి. తెలంగాణలోని అనేక గ్రామాలు, పట్టణాల్లో స్థానిక ఆచారాలను అనుసరించి శ్రావణ మాసంలో కూడా బోనాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. బోనాల సందర్భంగా పోతురాజు వీరనృత్యాలు, ఘటం ఊరేగింపులు, రంగం, శివసత్తుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలు, ఒగ్గు కథలు, జానపద కళారూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి. అమ్మవారి సోదరుడిగా భావించే పోతురాజు చేసే నృత్యం బోనాల ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. ఆయన అన్నారు అలాగే ఘటం ఊరేగింపు, రంగం కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తాయి. ఆయన అన్నారు

# నాగార్జున కాలనీలో బిఆర్ఎస్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ పర్యటన

సికింద్రాబాద్, ఆగస్టు 08(వార్త వేదిక సూర్య)



ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా ధ్యేయమని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ అన్నారు. నాగార్జున నగర్ నివాసులు గత సంవత్సరం నుండి చెట్ల కొమ్మలు వీధి దీపాలను కప్పివేయడం వల్ల రాత్రి వేళల్లో వెలుగులేమి సమస్యను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ సమస్య మరింత ఇబ్బందులు కలిగించింది. శనివారం నివాసుల అభ్యర్థన మేరకు మురారి స్మితా కోటేశ్ గౌడ్ స్వయంగా ప్రాంతాన్ని సందర్శించి, జీహెచ్ఎంసీ సిబ్బందితో సమన్వయం చేసి చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపట్టారు.దీంతో వీధి దీపాలు మళ్లీ వెలుగులు నింపగా, నివాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ,"నివాసులు సమస్యను తెలియజేసినందుకు ధన్యవాదాలు. జీహెచ్ఎంసీ సిబ్బంది తక్షణ స్పందనతో సమస్య పరిష్కరించడంలో సహకరించారు" అని తెలిపారు.



# నల్లగొండ

# డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేకపోయినా ఆందోళన వద్దు

## - నోటీసు అందిన ఓటర్లు మాత్రమే పత్రాలు సమర్పించాలి

రాజేంద్రనగర్, ఆగస్టు 08 ( వార్త వేదిక సూర్య ) :

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ--2026లో భాగంగా విడుదలైన ముసాయిదా ఓటరు జాబితాలో పేరు కనిపించని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఎన్నికల యంత్రాంగం స్పష్టం చేసింది. ముసాయిదా జాబితాలో పేరు లేకపోవడం లేదా సంబంధిత కారణాలతో నోటీసు అందడం అంటే ఓటరు పేరు తుది జాబితా నుంచి తొలగించినట్లు కాదని అధికారులు తెలిపారు. తమ అర్హతను నిరూపించుకునేందుకు అవసరమైన పత్రాలను సమర్పించేందుకు అవకాశం కల్పించడమే నోటీసు ఉద్దేశమని పేర్కొన్నారు. నోటీసు అందుకున్న ఓటర్లు మాత్రమే నోటీసులో సూచించిన విధంగా అవసరమైన పత్రాల స్వయంగా ధృవీకరించిన ప్రతులను సంబంధిత సహాయ ఎన్నికల అధికారులకు సమర్పించాలని సూచించారు. జనన ధృవీకరణ పత్రం, పాస్‌పోర్టు, విద్యా ధృవీకరణ పత్రం, శాశ్వత నివాస ధృవీకరణ పత్రం, ప్రభుత్వ ఉద్యోగి లేదా విశ్రాంత ఉద్యోగి గుర్తింపు పత్రం, కుల ధృవీకరణ పత్రం, కుటుంబ నమోదు పత్రం, భూమి లేదా ఇంటి కేటాయింపు ధృవీకరణ పత్రం తదితర నిబంధనలకు అనుగుణమైన పత్రాలను సమర్పించ వచ్చని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. సంబంధిత సహాయ ఎన్నికల అధికారి నుంచి నోటీసు అందుకున్న వారు మాత్రమే నోటీసులో పేర్కొన్న సూచనల ప్రకారం పత్రాలను సమర్పించాలని తెలిపారు. నోటీసు అందినంత మాత్రాన ఓటరు పేరు తొలగించబడినట్లు భావించరాదని, అర్హతను నిర్ధారించుకునేందుకు పూర్తి అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ--2026 ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల యంత్రాంగం తెలిపింది.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ

## -అమ్మవారి బోనాల మహోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు
## -బోనాల ఉత్సవాలకు పటిష్ట భద్రత కల్పించాలి
## .మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్

మొయినాబాద్ మున్సిపాలిటీ , ఆగస్టు 08 ( వార్తా వేదిక సూర్య)



ఆషాడ మాసం సందర్భంగా చిలుకూరులో ఉన్న శ్రీ పోచమ్మ దేవాలయంలో 9వ తేదీ ఆదివారం జరగనున్న బోనాల మహోత్సవాల ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా శనివారం దేవాలయా పనులను పూర్తి చేయాలని ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్మాట్లాడుతూ, గ్రామస్తుల సహకారంతో బోనాల వేడుకలను ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలిపారు. అమ్మవారు చిలుకూరు గ్రామ ప్రజలను ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో వర్షాలు కురిసి చెరువులు కుంటలు నిండుకుండలా ఉండేలా వర్షాలు కురియాలని అమ్మవారు చూసుకోవాలని

ఈ ఏడాది కూడా అమ్మవారి ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేసి భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పిం చేందుకు ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నామని అదేవిధంగా పోతురాజులు గ్రామ ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

# తెలంగాణలో ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ సేవలు ప్రారంభం

## - మీసేవా కేంద్రాల ద్వారా సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం
## - కుటుంబ వివరాలకు అధికారిక ధ్రువీకరణ -- రెండు పని దినాల్లో సర్టిఫికెట్ జారీ

రాజేంద్రనగర్, ఆగస్టు 08 ( వార్త వేదిక సూర్య ) :




తెలంగాణ ప్రభుత్వం కుటుంబ వివరాలను ధ్రువీకరించే ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ సేవను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. కుటుంబానికి సంబంధించిన రిజిస్టర్ ప్రతిని పొందేందుకు అర్హులైన పౌరులు సమీప మీసేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మీసేవా ఆన్‌లైన్ పోర్టల్, మొబైల్ యాప్ ద్వారా కూడా ఈ సేవను పొందే అవకాశం ఉంది. కుటుంబ రిజిస్టర్‌లో వివరాలు నమోదై ఉన్న కుటుంబంలోని మేజర్ సభ్యుడు మాత్రమే ఆ కుటుంబ రిజిస్టర్ ప్రతిని పొందేందుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హుడిగా ప్రభుత్వం పేర్కొంది. దరఖాస్తు చేసుకున్న తర్వాత నిర్ణీత ప్రభుత్వ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తు స్వీకరించిన తేదీ నుంచి సాధారణంగా రెండు పని దినాల్లో ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్‌ను జారీ చేసే విధంగా సేవను రూపొందించారు. కుటుంబ సభ్యుల వివరాల ధ్రువీకరణ, వివిధ ప్రభుత్వ అవసరాలు, ఆస్తి లేదా వారసత్వ సంబంధిత వ్యవహారాల్లో ఈ ధ్రువపత్రం ఉపయోగపడే అవకాశం ఉంది. అయితే ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్, లీగల్ హెయిర్ సర్టిఫికెట్ రెండూ ఒకటే కావని అధికారులు స్పష్టం చేస్తున్నారు. మరణించిన వ్యక్తికి సంబంధించిన వారసుల హక్కుల కోసం అవసరమైన సందర్భాల్లో ప్రత్యేకంగా లీగల్ హెయిర్ సర్టిఫికెట్ అవసరం కావచ్చు. ప్రజలు తమ కుటుంబ వివరాలు రిజిస్టర్‌లో సరిగ్గా నమోదై ఉన్నాయో లేదో పరిశీలించుకుని, అవసరమైనప్పుడు మీసేవా కేంద్రం ద్వారా ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
GENERALNEWS
https://epaper.vaarthavedikasurya.com




# నాగర్‌కర్నూల్

## నిధుల గురించి అడిగితే వివక్ష

### అడిగిన వారిపై వ్యక్తిగతంగా దూషణలు మరియు వేధింపులు

దేవరకొండ ఆగస్టు 8 (వార్తా వేదిక సూర్య):-



కొండమల్లేపల్లి పట్టణం గ్రామ పంచాయతీలో దాదాపు రెండు నెలల నుండి మా యొక్క వార్డులలో వీధి దీపాలు కాలి పోయిన వాటి స్థానంలో తిరిగి కొత్త లైట్లు అమర్చడం లేదు ఈ సమస్యను గ్రామ పంచాయతీ ఈవో గారి దృష్టికి ఎన్నోసార్లు తీసుకు వెళ్లిన కూడా సమస్య పై స్పందించడం లేదు. కానీ మాకు ఓట్లు వేసిన ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండడానికి మా యొక్క సొంత నిధులతో వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. పరిశుభ్రత విషయంలో మా యొక్క సొంత మనుషులతో వాటిని శుభ్రం చేయిస్తాము. లక్షలు పెట్టి గెలిచిన మేము కొన్ని వేల రూపాయలకు బయపడకుండా ప్రజల అవసరాలే ధ్యేయంగా పనిచేస్తాము. గ్రామ పంచాయితీలలో లెక్కలు మరియు నిధుల దుర్వినియోగం గురించి అడిగితే ఎలాంటి సమాచారం ఇవ్వకపోగా మీ వార్డులలో పని చేయము మీకు దిక్కున చోట చెప్పుకోండి మీరు ఏమి చేయలేరు అని దూషిస్తూ వేధిస్తున్నాడు కానీ ఈ విషయంలో అన్ని అవినీతిని బయటపెట్టడానికి మేము ఎప్పుడు ముందే ఉంటాము. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అట్టి అవినీతిని ప్రజల ముందు పెడతామని తెలియజేస్తున్నాము

## కొండమల్లేపల్లి సర్పంచి యుగంధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన కాలనీవాసులు

దేవరకొండ ఆగస్టు 8 (వార్తా వేదిక సూర్య ):




కొండమల్లేపల్లి గ్రామంలోని బస్టాండ్ కు ఎదురుగా ఉన్న పాత గ్రామపంచాయతీ రోడ్డు 6వ వార్డులో కొన్ని సంవత్సరాలుగా ఉన్న సమస్యకు ఇప్పుడు పరిష్కారం లభించింది. వర్షం పడితే మురుగునీరు నిలిచి వ్యాపారస్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే ఈ రోడ్డు ఇప్పుడు అందరి ప్రశంసలు అందుకుంటోంది

ఫోటోలో కనిపిస్తున్నట్లు వర్షం వచ్చిన ప్రతిసారీ ఈ రోడ్డుపై మురుగునీరు, వర్షపు నీరు నిలిచేది. దీంతో ద్విచక్ర వాహనదారులు జారిపడేవారు. వ్యాపారస్తుల దుకాణాల ముందు నీరు, చెత్త పేరుకుపోయి వ్యాపారాలు దెబ్బతినేవి. పాదచారులు ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు రోడ్డు దాటడానికి కూడా ఇబ్బంది పడేవారు సర్పంచ్ యుగంధర్ రెడ్డి వెంటనే అక్కడ సమస్యను పరిష్కారం చూపి

గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన మరమ్మతులు, అభివృద్ధి పనులతో ఇప్పుడు ఆ రోడ్డు పూర్తిగా మారిపోయింది. నీరు నిలవకుండా సరైన రోడ్డు లెవెలింగ్ పనులు చేపట్టడంతో ఈరోజు రోడ్డుపై సాఫీగా వాహనాలు, ప్రజలు తిరుగుతున్నారు. దుకాణాల ముందు నీరు నిలవడం తగ్గడంతో వ్యాపారస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ పనులను పరిశీలించేందుకు వచ్చిన స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు రోడ్డు పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు ప్రజల నుంచి కృతజ్ఞతలు

ఇన్ని రోజులుగా ఉన్న సమస్యను పరిష్కరించినందుకు స్థానికులు, వ్యాపారస్తులు కొండమల్లేపల్లి సర్పంచ్ యుగంధర్ రెడ్డి గారికి, ఉప సర్పంచ్ గారికి, 6వ వార్డు సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు

## ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

### ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా అధ్యక్షులు బండారు సుధాకర్

### భక్తులకు అన్నదాన కార్యక్రమం

దేవరకొండ ఆగస్టు 8 (వార్తా వేదిక సూర్య ):-



కొండమల్లేపల్లి పట్టణంలోని హైదరాబాదు రోడ్డులో గల ప్రముఖ శ్రీ పద్మావతి గోదా వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. దివంగత స్వర్గీయులు కుంభం పుల్లారెడ్డి సుజాతమ్మ దంపతులు నిర్మించిన అపురూపమైన పుణ్యక్షేత్రం అర్ధగిరి క్షేత్రం. ఈ క్షేత్రాన్ని వారి తనయుడు కుంభం మనోహర్ రెడ్డి ఇన్ని రోజులుగా నిర్వహణ చూసుకున్నారు. ప్రస్తుతం నూతన కమిటీ ఆలయ అభివృద్ధికి తోడ్పడేటట్లు తీర్మానాలు చేశారు. ఆలయ నూతన ట్రస్ట్ కమిటీ శాశ్వత ధర్మకర్త గౌరవ అధ్యక్షులుగా కుంభం మనోహర్ రెడ్డి, అధ్యక్షులుగా బండారు సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా మారం భాస్కర్ రెడ్డి, కోశాధికారిగా పంపాటి శ్రీధర్, ఉపాధ్యక్షులుగ వేమన్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, ఏరుకొండ రాము తో పాటు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి, చిత్తరంజన్ రెడ్డి న్యాయం సుభాష్ రెడ్డి కేసాను లింగారెడ్డి తో పాటు పలువురు పెద్దలు ప్రముఖులు పాల్గొన్నారు

## విద్యారంగం సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలువిఫలం : ఎస్ఎఫ్ఐ




ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నాంపల్లి ఆగస్టు 08(వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి విద్యా విజ్ఞాన శిక్షణ తరగతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ నల్గొండ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్ష తరగతులను ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా రోజు రోజుకు కుంటుపడుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ విద్యకు పాడె కట్టి ప్రయివేట్ విద్యా సంస్థల పల్లకి మోస్తున్న ముఖ్యమంత్రి గారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 100రోజులలో విద్యా రంగ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటే ఆచరణ గడప దాటలేదు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ సమస్య విద్యార్థులను పిడిస్తున్న ప్రైవేట్ కళాశాలలో సర్టిఫికెట్ల కోసం విద్యార్థులను వేధిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులతో కలిసి బలమైన సమరశీల పోరాటాలు నిర్వహించడం కోసం ఈ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. ఈ యొక్క శిక్షణ తరగతులలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించ భవిష్యత్ కార్యాచరణ రూపొందించి బలమైన పోరాటాలు నిర్వహించి హక్కులు అడుక్కుంటే కొట్లాడి సాధించుకుంటేనే వస్తాయని చెప్పిన అంబేద్కర్,భగత్ సింగ్, చేగువేరా ఆశయాలతో పోరాడుతామని అన్నారు.

ఈకార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్,రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, కోరే రమేష్, బుడిగ వేంకటేష్, ముస్కు రవిందర్, జగదీష్,లోహి ,జిల్లా ఉపాధ్యక్షుడు మారుపాక కిరణ్, మూడవత్ జగన్ నాయక్,వీరన్న, నవదీప్, ఇనోష్,పవన్, నాంపల్లి మండల నాయకులు గణేష్, వర్షిత్, స్పందన శ్రీహర్షిత, పూజ, భవాని ,వెన్నెల తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం!!



మూడవ శనివారం వారం దిగ్విజయంగా ముగిసిన హనుమాన్ చాలీసా పారాయణం!!

దేవరకొండ ఆగస్టు 8 ( వార్తా వేదిక సూర్య):-

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రతి శనివారం ఉదయం ఆరున్నర గంటల నుండి 7 గంటల వరకు హనుమాన్ చాలీసా పారాయణం ఉంటుంది .ఈరోజు మూడవ శనివారం హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ పురోహితులు ధేరం జయప్రకాష్ శర్మ హనుమాన్ విగ్రహానికి జలాభిషేకం చేసి చందూరం నెయ్యి ,కుంకుమ, పసుపు తమలపాకులతో అలంకరణ చేసి పూలమాలలు వేశారు. ఘనంగా ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం ముకుమ్మడిగా పారాయణం 7 పర్యాయాలు చదివారు. ఈ సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణం గురించి గురుస్వాములు పలు సూచనలు చేశారు .

**హనుమాన్ చాలీసా విధానం**

హనుమాన్ చాలీసా అంటే 40 దోహాలు/చౌపాయిలతో ఉన్న స్తుతి. దీన్ని తులసీదాసు రచించారు. రోజూ భక్తితో చదివితే చాలా మంచిది.

**చదివే విధానం**

1. సమయం ఉదయం స్నానం చేసి, పరిశుభ్రంగా కూర్చొని చదవడం ఉత్తమం. మంగళవారం, శనివారం ప్రత్యేకంగా ఫలితం ఉంటుంది.
2. స్థలం హనుమాన్ గుడిలో లేదా ఇంట్లో పూజ గదిలో దీపం వెలిగించి, హనుమాన్ ఫోటో/విగ్రహం ముందు కూర్చోండి.
3. క్రమం
 - ముందు 3 సార్లు "ఓం శ్రీ హనుమతే నమః" అని ధ్యానం చేయండి
 - దోహాతో మొదలుపెట్టి 40 చౌపాయిలు చదవండి
 - చివరి దోహాతో ముగించండి
 - చివర్లో "శ్రీ రామ జయ రామ జయ జయ రామ" 3 సార్లు
4. సంఖ్య: 1 సారి, 3 సార్లు, 7 సార్లు లేదా 11 సార్లు చదవచ్చు. కోరిక ఉంటే 108 సార్లు కూడా పారాయణ చేస్తారు.
5. నియమం చదివేటప్పుడు మనసు రాముడి మీద, హనుమంతుడి మీద ఉంచాలి. మద్యం, మాంసం వంటివి మాని సాత్వికంగా ఉండడం మంచిది.

**హనుమాన్ చాలీసా వలన కలిగే ఉపయోగాలు**

1. భయం మరియు నెగెటివ్ ఎనర్జీ తొలగుతుంది
"భూత పిశాచ నికట నహి ఆవై, మహావీర జబ నామ సునావై" అని చాలీసాలో ఉంది. రాత్రి భయాలు, చెడు కలలు, భూత ప్రేత భయం ఉన్నవారు చదివితే ధైర్యం వస్తుంది.
2. ఆరోగ్యం మరియు బలం
హనుమంతుడు బలానికి, ఆరోగ్యానికి దేవుడు. రెగ్యులర్ గా చదివితే రోగాలు తగ్గుతాయి, శరీరంలో శక్తి పెరుగుతుంది. "నాసై రోగ హరై సబ పీరా"
3. కష్టాలు, శని దోషం తగ్గుతాయి
శని దశ, గ్రహ దోషాలు ఉన్నవారు మంగళ, శని వారాల్లో 11 సార్లు చదివితే ఇబ్బందులు తగ్గుతాయని నమ్మకం. కోర్టు కేసులు, అప్పులు, ఆఫీస్ సమస్యల్లో సహాయం దొరుకుతుంది.
4. మనశ్శాంతి మరియు ఏకాగ్రత
మనసు చంచలంగా ఉన్నప్పుడు చదివితే ప్రశాంతత వస్తుంది. చదువుకునే పిల్లలకు జ్ఞాపకశక్తి, ఫోకస్ పెరుగుతుంది. "విద్యావాన గుణి అతి చాతుర"
5. రామ భక్తి పెరుగుతుంది
చాలీసా అంతా రాముడి సేవ గురించే. దీన్ని చదివితే రాముడి అనుగ్రహం తో పాటు హనుమంతుడి అనుగ్రహం కూడా లభిస్తుంది. "రామ కాజు కినే బిన మోహి కహా విశ్రామ"
6. సంకల్ప సిద్ధి
ఏదైనా పని మొదలుపెట్టే ముందు చదివితే ఆటంకాలు తొలగి పని సజావుగా అవుతుంది. ఇంటర్వ్యూ, పరీక్షలకు వెళ్లే ముందు చదివేవారు చాలా మంది ఉన్నారు

చిన్న టిప్ అర్థం తెలియకపోయినా పర్వాలేదు, భక్తిగా చదివితే చాలు. కానీ అర్థంతో చదివితే ఇంకా బాగా కనెక్ట్ అవుతారు

ఈ కార్యక్రమంలో వింజమూరు సత్యనారాయణ, వింజమూరు చంద్రమౌళి, భత్తుల పరమేశ్వర్, ఏరుకొండ రాము, దాచేపల్లి వెంకటేశ్వర్లు, నేలటి వెంకటేశ్వర్లు, మారం వెంకటేశ్వర్లు, గాజుల కుషాల్, భూతరాజు భరత్ కుమార్, నెల్లికంటి గోపి, నరసింహ, మహేశ్వర్ రెడ్డి, పద్మశ్రీ ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## వన మహోత్సవంతో ప్రారంభమైన "మండల జనరల్ బాడీ సమావేశం"

### ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జాప్యం చేయొద్దు -- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ ఆగస్టు 8 (వార్తా వేదిక సూర్య)




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో వివిధ శాఖల అధికారులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించి భావితరాలకు పచ్చని తెలంగాణను అందించాలని సూచించారు

అనంతరం మండల కార్యాలయంలో నిర్వహించిన మండల జనరల్ బాడీ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించారు

ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా అందేలా ప్రతి శాఖ అధికారి సమన్వయంతో పనిచేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులను ఆదేశించారు

ఈ సమావేశంలో మండల తహసీల్దార్, ఎంపీడీఓ, మండల విద్యాధికారి ( ఎం ఈ ఓ ), వ్యవసాయ శాఖ అధికారి, ఉద్యానవన శాఖ అధికారి, పశుసంవర్ధక శాఖ అధికారి, గ్రామీణ నీటి సరఫరా ( ఆర్ డబ్ల్యూ ఎస్ ) అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ (టీజీఎస్పీడీసీఎల్ ) అధికారులు, రోడ్లు ఒ భవనాల (=ఒడీ) శాఖ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఐసీడీఎస్ (సీడీపీఓ ), ఉపాధి హామీ పథకం అధికారులు, పౌర సరఫరాల శాఖ, అటవీ శాఖ, హౌసింగ్ శాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని సర్పంచులు సమావేశానికి హాజరయ్యారు

సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, పెండింగ్ పనులు, ఎదురవుతున్న సమస్యలను నివేదికల ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు

ఈ సందర్భంగా గ్రామాల వారీగా మాట్లాడిన సర్పంచులు తమ గ్రామాల్లో తాగునీటి సమస్యలు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ అంతరాయాలు, సాగునీటి సమస్యలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, అంగన్‌వాడీ భవనాల అవసరం, వైద్య సేవలు, రేషన్ పంపిణీ, ఉపాధి హామీ పనులు, పెండింగ్ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు

అనంతరం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్పందిస్తూ, ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన ప్రతి అధికారి గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి వెంటనే సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు

తాగునీటి సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను, పాడైన ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను, రైతులకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాలని విద్యాశాఖ అధికారులను, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు ప్రజలకు నాణ్యంగా అందించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు

అలాగే గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు, అంతర్గత రహదారులు, కమ్యూనిటీ భవనాలు, ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్, ఆర్ ఒ బీ శాఖ అధికారులకు సూచించారు. మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల కల్పన, ఉపాధి హామీ పనుల సమర్థవంతమైన అమలుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అధికారులు ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాలి. నిర్లక్ష్యం, జాప్యాన్ని సహించేది లేదు. ప్రజల సమస్యల పరిష్కారమే మనందరి ప్రథమ కర్తవ్యం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు

ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మండల వివిధ శాఖల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు



## కేటీఆర్ చేతుల మీదుగా బోనాల పాట విడుదల

నాంపల్లి ఆగస్టు 08(వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండల పరిధిలోని దామెర గ్రామానికి చెందిన మండల పెద్దలు కుమార్తె ప్రణీత, ఆషాఢ బోనాల పండుగను పురస్కరించుకుని నూతనంగా చిత్రీకరించిన భక్తిరస గేయాన్ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ శనివారం ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ "ప్రణీత అఫీషియల్" యూట్యూబ్ ఛానల్‌ను లాంఛనంగా ప్రారంభించి, ప్రణీతకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సంస్కృతీ సాంప్రదాయాలను చాటిచెప్పేలా పాట రూపుదిద్దుకోవడం పట్ల ఆయన అభినందించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:
దామెర సహదేవ్ -- గ్రామ సర్పంచ్
కాటబోయిన శంకరయ్య -- ఉప సర్పంచ్
ముఖ్య నాయకులు ఒ గ్రామ పెద్దలు: గాజుల హరిబాబు, నక్క శ్రీనివాసులు, మంటిపెల్లి శివకుమార్, వల్లపు పర్వతాలు, సిరిపంగి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోమశిలకు రాష్ట్ర హౌసింగ్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్

ఆగస్టు08 వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



స్వాగతం పలికిన జిల్లా హౌసింగ్ శాఖ్రాణ గోపాల్ నాయక్,, ఐజు హరి నాయక్, రాజవర్ధన్ రెడ్డి జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ

తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ విపి గౌతమ్(ఐఏఎస్) నేడు కుటుంబ సభ్యులతో సోమశిల పర్యటన కు విచ్చేసారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ , జిల్లా గృహ నిర్మాణ శాఖ్రాణ గోపాల్ నాయక్ , ఐజు లు హరి నాయక్ , రాజవర్ధన్ రెడ్డి , వీణ గౌతమ్ ని శాలువాతో సన్మానించి మర్యాదపూర్వకంగా వారికి స్వాగతం పలికారు.

## అధిక ధరలకు ల్యాబ్ పరీక్షలు చేస్తే

ఆగస్టు08 వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



అధిక ధరలకు ల్యాబొరేటరీ పరీక్షలు నిర్వహిస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని వనపర్తి డీఎంహెచో సాయినాథ్ హెచ్చరించారు. ఆరోగ్య పరీక్షలకు అధిక ధరలు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదుతో శనివారం శ్రీ దయాగ్నస్టిక్ సెంటర్ను ప్రత్యేక బృందం తనిఖీ చేసి నోటీసులు జారీ చేసింది. పరీక్షల వారీగా వసూలు చేసిన మొత్తాలు, సంబంధిత రికార్డులు సమర్పించాలని ఆదేశించారు.

## లేబర్ కోడ్ల రద్దు వరకు పోరాటం:

ఆగస్టు08వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :




కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిద్దామని సీఐటీయూ జిల్లా కోశాధికారి నిక్సన్ పిలుపునిచ్చారు. కొత్తకోటలో అంగన్వాడీ మండల అధ్యక్షురాలు వనజకుమారి అధ్యక్షతన కార్మికుల సమావేశం నిర్వహించారు. ఆగస్టు 10న జరిగే జైల్భరోను విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.18 వేల వేతన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 81
ఆదివారం
09 ఆగష్టు 2026



## వడ్డేమాన్ లో శ్రీశనేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో తిలతైల అభిషేక పూజలు

**నాగర్ కర్నూల్ ఆగస్టు 08 ( వార్త వేదిక సూర్య ) :**
బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య వైభవంగా జరిగాయి.శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## పొలం గెట్టు విషయంలో ఘర్షణ.. రైతుపై దాడి..

**చలికె పారతో తలపై కొట్టినట్లు ఫిర్యాదు.. ఆసుపత్రిలో చికిత్స...**

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 8 (వార్తా వేదిక సూర్య):**
పొలం గెట్టు విషయంలో జరిగిన ఘర్షణలో ఓ రైతుపై ఇద్దరు వ్యక్తులు దాడి చేసి గాయపరిచిన ఘటన నవాబుపేట మండల పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. లోకిలేవు గ్రామానికి చెందిన ఓ రైతుకు గ్రామ శివారులోని సర్వే నంబర్ 248లో రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది.

వరి సాగు కోసం పొలం పనులు చేసుకుంటున్న సమయంలో శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో పక్క పొలానికి చెందిన ఎరుకలి పోచయ్య, ఎరుకలి యాదయ్యలు పొలాల మధ్య ఉన్న గెట్టు రాయిని తొలగించి, తన పొలం వైపు ఉన్న గెట్టును చలికె పారలతో నరికుతున్నారని బాధితుడు ఆరోపించాడు. ఈ విషయంపై వారిని ప్రశ్నించగా ఇద్దరూ తనతో గొడవపడి దూషించారని తెలిపాడు.

ఈ క్రమంలో ఎరుకలి పోచయ్య తన చేతిలో ఉన్న చలికె పారతో తల ఎడమ వైపున కొట్టడంతో గాయమైనట్లు బాధితుడు పేర్కొన్నాడు. ఎరుకలి యాదయ్య కూడా తనపై చేతులతో దాడి చేసినట్లు ఫిర్యాదులో తెలిపాడు.

గాయపడిన బాధితుడు తన కుమారుడికి సమాచారం ఇవ్వడంతో అతను అక్కడికి చేరుకుని 108 అంబులెన్స్‌లో మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఈ ఘటనపై బాధితుడు నవాబుపేట పోలీసులను ఆశ్రయించి, తనపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరాడు. పోలీసులు ఫిర్యాదు మేరకు ఘటనపై విచారణ చేపట్టాల్సి ఉంది.

## సిపిఐ పాదయాత్ర



**కేంద్ర రాష్ట్రల ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించండి,అధిక ధరలను నియంత్రించండి.**

**నాగర్ కర్నూల్ ఆగస్టు 08 ( వార్త వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ మండల పరిధిలోని కుమ్మెర గ్రామానికి పాదయాత్ర చేరుకున్నది, కుమ్మెర బస్టాండ్ సెంటర్లో మీటింగ్ ఏర్పాటు సిపిఐ సీనియర్ నాయకులు దాంగట్ల సీతారాములు, సిపిఐ కుమ్మెర గ్రామ కార్యదర్శి, బౌరమ్మ, అధ్యక్షతన జరిగింది,

కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పాదయాత్ర ద్వారా దేశవ్యాప్తంగా తిరుగుతూ అధిక ధరలను నియంత్రించాలి, ప్రతి ఒక్కడికి ఉద్యోగం కల్పించాలి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి,సిపిఐ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో రాజకీయ జోక్యం లేకుండా అసలైన లబ్ధిదారులను గుర్తించి ఇల్లు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే కాకుండా నిరుపేద ప్రజలందరికీ ఇండ్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు

లేకపోతే ప్రజలను సమీకరించి ఎంపీడీవో, కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన తెలియజేశారు అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన అన్ని రకాల హామీలను నెరవేర్చాలని వారి సందర్భంగా ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ కౌన్సిల్ సభ్యులు పి.కృష్ణాజీ, డిహెచ్పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి, వంకేశ్వరం శ్రీనివాసులు, సిపిఐ నాగర్ కర్నూల్ టౌన్ కార్యదర్శి కొత్త రామస్వామి, దేవమ్మ, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మాదుగుల నరసింహ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు తన్నీరు మల్లయ్య, కళాఖరులు తదితరులు పాల్గొన్నారు,

## 100 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వాలంటీర్లు




**మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో మూడు రోజుల ప్రత్యేక శిక్షణ ప్రారంభం..**

**విద్యార్థుల అభ్యాస నైపుణ్యాల మెరుగుదలే లక్ష్యం..**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చొరవ...**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 8 (వార్తా వేదిక సూర్య):**
మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించేందుకు చేపట్టిన విద్యా వాలంటీర్ల కార్యక్రమంలో భాగంగా 100 మంది వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో ఆగస్టు 8, 9, 10 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగనుంది.

ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చొరవతో విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. గత విద్యా సంవత్సరంలో నియోజకవర్గంలోని 35 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా విద్యా వాలంటీర్ల వ్యవస్థను అమలు చేయగా, విద్యార్థుల హాజరు పెరగడం, అభ్యాస సామర్థ్యాలు మెరుగుపడటం, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వంటి సానుకూల ఫలితాలు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.

**పారదర్శకంగా ఎంపిక..**

ఈ ఫలితాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత విద్యా సంవత్సరంలో కార్యక్రమాన్ని 100 ప్రభుత్వ పాఠశాలలకు విస్తరించారు. విద్యావంతులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ప్రత్యేక ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహించారు. పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి 100 మంది విద్యా వాలంటీర్లను ఎంపిక చేశారు.

**నిష్ణాతులతో శిక్షణ..**

ఎంపికైన వాలంటీర్లకు మహబూబ్‌నగర్ ఫస్ట్ శిక్షణ కేంద్రంలో నిపుణులైన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శిక్షణ అందిస్తున్నారు. బోధనా పద్ధతులు, విద్యార్థుల మానసిక స్థితిపై అవగాహన, సబ్జెక్టులపై పట్టు, డిజిటల్ లెర్నింగ్ విధానాలు తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నారు.

మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగుతుండగా, వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో తొలిరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు అవసరమైన నైపుణ్యాలను అభ్యసిస్తున్నారు.

**శిక్షణ అందించిన ఉపాధ్యాయులు..**

తొలిరోజు శిక్షణలో రజిత ( జీఎస్టీ ), హిమాబిందు (జీఎస్టీ), సురేష్ (జీఎస్టీ), ముస్తాక్ (ఎస్ ఏ మ్యాథ్స్), శ్రీనయ్య (ఎస్ ఏ సోషల్), శ్రీకాంత్ (ఎస్ ఏ సోషల్), సుష్మిత (ఎస్ ఏ సైన్స్), వెంకటయ్య (ఎస్ ఏ సోషల్), శ్రీనివాస్ (సైకాలజిస్ట్), ఫస్సియొద్దీన్ (మ్యాథ్స్) తదితరులు పాల్గొని శిక్షణ అందించారు.

**పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య..**

ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు పేద, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య మరింత చేరువవుతుందని విద్యావేత్తలు, స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో అమలు చేస్తున్న ఈ వినూత్న కార్యక్రమం ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.



# మహబూబ్‌నగర్



## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత...

**డ్రైవర్ అదుపులోకి.. యజమానిపై కేసు నమోదు...**

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 8 (వార్తా వేదిక సూర్య):**
ప్రభుత్వ అనుమతులు లేకుండా కరూర్ వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను నవాబుపేట పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. పోలీసుల వివరాల ప్రకారం.. శనివారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో పోలీస్ సిబ్బంది కరూర్ గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, కరూర్ వాగు వైపు నుంచి ఓ ట్రాక్టర్ రావడాన్ని గుర్తించారు. పోలీసులను గమనించిన డ్రైవర్ తప్పించుకునేందుకు ప్రయత్నించగా, సిబ్బంది అతడిని పట్టుకుని విచారించారు.

పట్టుబడిన వ్యక్తిని వల్లూరి విజయ్ (22), తండ్రి జంగయ్య, కరూర్ గ్రామం గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. విచారణలో వాగు నుంచి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను ట్రాక్టర్‌లో నింపుకుని ఇప్పటూర్, పరిసర గ్రామాల్లో విక్రయిస్తున్నట్లు డ్రైవర్ తెలిపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

పోలీసులు ట్రాక్టర్‌ను పరిశీలించగా టీజీ -06-ఎ-7166, ట్రాలీ నంబర్ టీజీ -06-ఎ-7167 గా ఉన్న మహీంద్రా 575 డీ ఐ ట్రాక్టర్‌లో ఇసుక నింపి ఉన్నట్లు గుర్తించారు. ట్రాక్టర్‌ను ఇసుకతో సహా నవాబుపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఈ వ్యవహారంలో ట్రాక్టర్ యజమానిగా పేర్కొన్న వల్లూరి చంద్రకళ తో పాటు డ్రైవర్ వల్లూరి విజయ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నవాబుపేట ఎస్సై నరేందర్ తెలిపారు..

## రెవెన్యూ మంత్రిని కలిసిన దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్...

**ఇందిరమ్మ ఇళ్ల ఎల్ 3 సమస్యల పరిష్కారం.. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు విజ్ఞప్తి...**

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 8 (వార్తా వేదిక సూర్య):**



దేవరకద్ర నియోజకవర్గ సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో శనివారం మంత్రిని కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల ఎల్ 3 సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్యాలయం ఏర్పాటుకు సంబంధించి ఫైనల్ రిపోర్టు ఇప్పటికే ప్రభుత్వానికి సమర్పించినందున, త్వరితగతిన కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే జీఎంఆర్ విజ్ఞప్తిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోరినట్లు తెలిపారు.

## చిన్నారులకు పెద్ద మనసు..!

**టచ్' అనాథాశ్రమ చిన్నారులతో టైనీ టోట్స్ విద్యార్థుల ఆత్మీయ సందడి**

**మహబూబ్‌నగర్ బ్యూరో ఆగస్టు 8 (వార్త వేదిక సూర్య ):**



చిన్న వయసులోనే పిల్లల్లో సేవా దృక్పథం, సామాజిక బాధ్యత, ప్రేమ, కరుణ, పంచుకునే గుణాలను పెంపొందించాలనే లక్ష్యంతో టైనీ టోట్స్ ప్రీ స్కూల్ విద్యార్థులు వినూత్న సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ భవాని, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు స్థానిక 'టచ్' అనాథాశ్రమాన్ని సందర్శించి అక్కడి చిన్నారులతో ఆత్మీయంగా గడిపారు.

ఈ సందర్భంగా టైనీ టోట్స్ విద్యార్థులు అనాథాశ్రమంలోని చిన్నారులతో కలిసి ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ, ముచ్చటిస్తూ ఎంతో ఆనందంగా గడిపారు. తమ వెంట తీసుకువచ్చిన దుస్తులు, పుస్తకాలు, స్టేషనరీ, ఆహార పదార్థాలు, బొమ్మలను ఆశ్రమ చిన్నారులకు అందజేసి తమ వంతు సహాయాన్ని అందించారు. చిన్నారుల మధ్య జరిగిన ఈ ఆత్మీయ కలయికతో ఆశ్రమంలో సందడి వాతావరణం నెలకొంది.

**చిన్న సహాయం.. పెద్ద ఆనందం..**

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భవాని మాట్లాడుతూ.. పిల్లలకు కేవలం పుస్తక జ్ఞానం అందించడం మాత్రమే కాకుండా, సమాజం పట్ల బాధ్యత, ఇతరుల పట్ల ప్రేమ, కరుణ, పంచుకునే మనస్తత్వం వంటి విలువలను చిన్నప్పటి నుంచే నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. 'షేరింగ్ అండ్ కేరింగ్' భావనను పిల్లల్లో పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. తమ చిన్న సహాయం కూడా ఎదుటివారి ముఖాల్లో ఎంతటి ఆనందాన్ని నింపగలదో విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా ప్రత్యక్షంగా తెలుసుకున్నారని పేర్కొన్నారు.

టచ్ అనాథాశ్రమ నిర్వాహకులు వినయ్ మాట్లాడుతూ.. ఆశ్రమ చిన్నారులతో ఆత్మీయంగా గడిపి, వారికి అవసరమైన వస్తువులను అందించిన టైనీ టోట్స్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అకాడమిక్--ఇండస్ట్రీ అనుసంధానంతోనే వికసిత భారత్ ఏ2047..



**పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ..**

**పాలమూరు యూనివర్సిటీ 'విజన్ ఇండియా ఏ2047' సదస్సులో నిపుణుల ప్యానెల్ చర్చ...**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 8 (వార్తా వేదిక సూర్య):**
విద్య, పరిశోధన, పరిశ్రమ, సాంకేతికత, యువశక్తిని సమన్వయం చేయడం ద్వారానే 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దగలమని పలువురు నిపుణులు పేర్కొన్నారు. పాలమూరు యూనివర్సిటీ ఆధ్వర్యంలో కన్హా శాంతివనంలో నిర్వహిస్తున్న విజన్ ఇండియా ఏ2047' జాతీయ సదస్సులో భాగంగా శనివారం యూనివర్సిటీ లైబ్రరీ ఆడిటోరియంలో అకాడమిక్--ఇండస్ట్రీ అనుసంధానం' అంశంపై ప్యానెల్ చర్చ నిర్వహించారు.

పరిశ్రమల్లో వస్తున్న సాంకేతిక మార్పులు, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా విద్యా విధానంలో మార్పులు తీసుకురావాలని నిపుణులు సూచించారు. విద్యార్థులకు తరగతి గది విద్యతో పాటు ఇంటర్న్‌షిప్‌లు, ఇండస్ట్రీ విజిట్లు, లైవ్ ప్రాజెక్టులు, ప్రాక్టికల్ ట్రైనింగ్, ఇండస్ట్రీ మెంటరింగ్ వంటి అవకాశాలను విస్తృతం చేయాలని అన్నారు.



ఈ చర్చకు ప్రొఫెసర్ పాట్రిక్, ఓయూ కామర్స్ మోడరేటర్‌గా వ్యవహరించగా, డా. ఎన్. రాజేందర్ (సీనియర్ సైంటిస్ట్, న్ ఐ న్ ), డా. జోషి (డీన్, ఎస్ వి ఎస్ మెడికల్ కాలేజ్), ప్రొఫెసర్ సాయి ప్రసాద్ ( బి ఐ టి ఎస్ పిలాని), టి ఎస్ వి రమణ (కో-ఫౌండర్ ఓ సీఈఓ , కోడ్ తంత్ర) తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమలు కలిసి పనిచేస్తే పరిశోధన ఫలితాలను సాంకేతికత, ఉత్పత్తులు, సేవలుగా మార్చే అవకాశాలు పెరుగుతాయని నిపుణులు తెలిపారు. ఇండస్ట్రీ స్పాన్సర్డ్ రీసెర్చ్, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్, ఇంక్యుబేషన్ సెంటర్లు, ఇన్నోవేషన్ హబ్‌లు, స్టార్టప్ ఎకోసిస్టమ్ కు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

యువతలో క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్, క్రియేటివిటీ, కమ్యూనికేషన్, లీడర్‌షిప్, డిజిటల్ స్కిల్స్ పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. యువతను కేవలం ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దేందుకు స్టార్టప్‌లు, ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

**పరిశ్రమలతో భాగస్వామ్యం కీలకం..**



కార్యక్రమానికి పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశ్వవిద్యాలయాలు కేవలం విద్యను అందించే కేంద్రాలుగా కాకుండా పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల భాగస్వామ్యానికి కేంద్రాలుగా అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. విద్యార్థులకు భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను అందించేందుకు పాలమూరు యూనివర్సిటీ కృషి చేస్తోందని తెలిపారు. ప్యానెల్ చర్చలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, పరిశ్రమల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గీతన్నల చైతన్య యాత్రకు ఘన స్వాగతం





**చౌటుప్పల్: ఆగస్టు 8 (వార్తా వేదిక సూర్య)** గీత కార్మికుల సమస్యలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ నిర్వహిస్తున్న గీతన్నల చైతన్య యాత్ర దండు మల్కాపూర్ గ్రామంలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం వద్దకు శనివారం చేరుకుంది. ఈ సందర్భంగా యాత్రలో పాల్గొన్న నాయకులు, గీత కార్మికులకు గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గీత కార్మికుల ఆర్థిక సహకార సంస్థ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్,గౌడ సంఘం నాయకులు, గీత కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే మల్కాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు కలగోని శ్రీధర్ గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు, వార్డు సభ్యులు పొట్లపల్లి శివశంకర్ గౌడ్, కల్లు గీత కార్మికుల సంఘం అధ్యక్షులు బుర్ర స్వామి గౌడ్, ఉపాధ్యక్షులు కిషన్, వార్డు సభ్యులు సుంకరి విజయ్‌కుమార్ గౌడ్తో పాటు గౌడ సంఘం సభ్యులు, గీత కార్మికులు పాల్గొన్నారు.గీత కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న చైతన్య యాత్రకు గౌడ సంఘాలు, గీత కార్మికులు మద్దతు తెలిపారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో దుకాణంలో అగ్నిప్రమాదం

**- రూ.2 లక్షల విలువైన సామగ్రి దగ్ధం**



**యాదగిరిగుట్ట ఆగష్టు 8 (వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట పట్టణంలోని పాతగుట్ట సమీపంలో శనివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గుండ్లపల్లి నర్సింహకు చెందిన దుకాణంలో షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దుకాణం నుంచి పొగలు, మంటలు రావడాన్ని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దీంతో మంటలు ఇతర దుకాణాలకు వ్యాపించకుండా అడ్డుకోగలిగారు. ప్రమాద సమయంలో దుకాణంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో దుకాణంలో ఉన్న వివిధ రకాల సామగ్రి మంటల్లో కాలిపోయిందని యజమాని గుండ్లపల్లి నర్సింహ తెలిపారు. సుమారు రూ.2 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు ఆయన పేర్కొన్నారు. అగ్నిప్రమాదానికి షార్ట్‌సర్క్యూటే కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అధికారులు, అగ్నిమాపక సిబ్బంది నష్టం వివరాలను అంచనా వేశారు.

## మోటకొండూరు ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ

**- ఆదర్శంగా నిలిచిన**

**కాంగ్రెస్ నాయకుల సేవా దృక్పథం**

**ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్ష**

**మోటకొండూరు, ఆగస్టు 08(వార్త వేధిక సూర్య):–** ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం మోటకొండూరులో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మోటకొండూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. బీర్ల అనిత జన్మదినం సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన అనారోగ్య బాధితులకు, అలాగే వారి వెంట ఉన్న సహాయకులకు కాంగ్రెస్ నాయకులు బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాయకుల జన్మదిన వేడుకలను కేవలం ఆడంబరాలకు పరిమితం చేయకుండా, ప్రజలకు ఉపయోగపడేలా ఇలా సేవా కార్యక్ర మాల ద్వారా జరుపుకోవడం అందరికీ ఆదర్శనీ యమన్నారు. ‘సేవే లక్ష్యం… ప్రజల సంక్షేమమే ధ్యేయం’ అనే నినాదంతో ముందుకు సాగుతున్న బీర్ల అనిత.. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సంతోషాలతో జీవితం కొనసాగించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సేవా కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ బుగ్గ కొమురయ్య, జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు, ఆలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆలేటి ఉమేష్ చురుగ్గా పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు కొల్లూరి బిక్షపతి, రేగు అశోక్, బాల్ద మధు, వస్పరీ శ్రీకాంత్, బోట్ల నాగులు, రాపోలు శ్రీకాంత్, రేగు మణికంఠ, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఇప్ప మహేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# యాదాద్రి భువనగిరి

## పరిశ్రమ కృషి అభినందనీయం

**- సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్**



**ఆగస్ట్ 08,వార్త వేదిక సూర్య ,చౌటుప్పల్:** విద్యాభివృద్ధికి నోషి పరిశ్రమ చేస్తున్న కృషి అభినందనీయమని సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నోషి పరిశ్రమ సహకారంతో చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ, విద్యార్థులకు మరుగుదొడ్ల నిర్మాణానికి శనివారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి, రోడ్డు పాఠశాల అభివృద్ధికి నోసి పరిశ్రమ అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగమైన నోషి పరిశ్రమ యాజమాన్యానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పరిశ్రమ సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుర్కంటి అనూప్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి రమేష్, బొమ్మ శ్వేత, బొమ్మ అమరావతి, ఫాతిమా, దోనూరి కిరణ్ రెడ్డి, గట్టు ప్రశాంత్, పాక రాము, సుంకరి శ్రీను, దేశట్ల చైతన్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మ మైసయ్య, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గీతన్నల చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయండి

**రామన్నపేట( వార్త వేదిక సూర్య) ఆగస్టు 8 :** ఆగస్టు 09 న రామన్నపేట మండల కేంద్రానికి వస్తున్న గీతన్నల బస్సు యాత్ర సందర్భంగా బోగారం గ్రామ కల్లు గీత కార్మికులతో గీతన్నల చైతన్య బస్సు యాత్ర పోస్టర్ అవిష్కరించి, బస్సు యాత్రను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ బస్సు యాత్రలో రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం, అంతే కాకుండా వివిధ మండలాల నాయకులు పాల్గొంటున్నారు. కావున మన మండలం నుండి మండల నాయకులు, సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మరియు గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో జిల్లా సహాయ కార్యదర్శి బావండ్లపల్లి బాలరాజు, మండల అధ్యక్షులు కూనూరు మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు మునికుంట్ల లెనిన్, అంతటి దశరథ, చెరుకు సత్తయ్య, జయమ్మ, చెరుకు నర్సింహా, కూనూరు శంకరయ్య, కూనూరు బక్కులు, కూనూరు రాములు తదితరులు పాల్గొన్నారు

## 31వ వార్డులో పారిశుద్ధ్యంపై నిరంతరం ప్రత్యేక దృష్టి

**- సుమయ్య తబస్సుం షఫీక్ అహ్మద్**



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 08,వార్త వేదిక సూర్య :** భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డు బంజారా హిల్స్‌లో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి . ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం షఫీక్ అహ్మద్ వార్డులోని ప్రజలను నేరుగా కలిసి పారిశుధ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఇంటికి చెత్త సేకరణ వాహనం సక్రమంగా వస్తుందా, చెత్త సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, డ్రైనేజీ, మురుగునీటి సమస్యలు ఎదురవుతున్నాయా అనే అంశాలపై ప్రజల నుంచి వివరాలు సేకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డులోని ఓపెన్ ప్లాట్లలో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని సూచించారు. ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోవడం వల్ల దోమల వ్యాప్తి, దుర్వాసనతో పాటు అనేక అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు.రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని దోమల వ్యాప్తి, చెత్త పేరుకుపోవడం, మురుగునీరు నిల్వ ఉండటం వంటి సమస్యలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే వార్డును మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ.. ప్రతి ఒక్కరి బాధ్యత

**- సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్**



**చౌటుప్పల్, ఆగస్ట్ 08,వార్త వేదిక సూర్య :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా చేపట్టాలన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా చేపట్టాలని సూచించారు. మొక్కల పెంపకంతో అటవీ శాతం పెరుగుతుందని, తద్వారా పర్యావరణ సమతుల్యతతో పాటు సమయానికి వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుర్కంటి అనూప్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి రమేష్, బొమ్మ శ్వేత, బొమ్మ అమరావతి, ఫాతిమా, దోనూరి కిరణ్ రెడ్డి, గట్టు ప్రశాంత్, పాక రాము, సుంకరి శ్రీను, దేశట్ల చైతన్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మ మైసయ్య, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలి

**- ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమకారులకు పెన్షన్ మంజూరు చేయాలి**

**-11న ఆలేరులో జరిగే ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సును జయప్రదం చేయండి**

**- కరపత్రాల ఆవిష్కరణలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెళ్ళ రమేష్ మాదిగ**



**మోటకొండూరు, ఆగస్టు 08(వార్త వేధిక సూర్య):–** దళిత గిరిజనుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నాడు చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన ‘డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అభయహస్తం’ పథకాన్ని వెంటనే ప్రకటించి, అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెళ్ళ రమేష్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 11న ఆలేరులోని వైఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో జరగనున్న ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మోటకొండూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి వంగపల్లి చిరంజీవి మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రమేష్ మాదిగ ముఖ్య అతిథిగా, జిల్లా కన్వీనర్ బొట్ల శ్రీనివాస్ మాదిగ గౌరవ అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కూరెళ్ళ రమేష్ మాదిగ మాట్లాడుతూ.. 30 ఏళ్ల నిరంతర పోరాట ఫలితంగా ఏబీసీడీ (ఎాదీజణ) వర్గీకరణ సాధ్యమైందని, వర్గీకరణ చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. అయితే, గత ప్రభుత్వాల మోసాలను తిప్పికొట్టి, మార్పు కోసం కాంగ్రెస్ వైపు నిలిచిన మాదిగలకు ప్రస్తుత ప్రభుత్వం కూడా నిరాశే మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ న్యాయమైన డిమాండ్ల సాధనపై భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకే ఈ నెల 11న ఆలేరులో సదస్సు నిర్వహిస్తున్నట్లు, దళితులు, మాదిగ బిడ్డలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పల్లె మైసయ్య, ఆడపు బిక్షపతి, మాదిగ యువసేన జిల్లా నాయకులు ముదుగుల శ్రీకాంత్, యువసేన మండల నాయకులు కొల్లూరు మధు, జంపాల ఆత్మరావ్, వంగపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీఐ మొలుగూరి రవిని కలిసిన మండలం వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్



**రామన్నపేట (వార్తా వేదిక సూర్య) ఆగస్టు 8 :** రామన్నపేట మండలం వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు శ్యామల నాగరాజు సభ్యులతో బృందం ఆధ్వర్యంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మొలుగూరి రవిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు సీఐకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రామన్నపేట ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖకు మీడియా పూర్తి సహకారం అందిస్తుందని, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు పోలీసు - మీడియా మధ్య సమన్వయం ఉండాలని కోరారు. సీఐ మొలుగూరి రవి మాట్లాడుతూ, నేరాల నియంత్రణ, శాంతి భద్రతల నిర్వహణలో మీడియా పాత్ర కీలకమని అన్నారు. జర్నలిస్టులు ఇచ్చే సమాచారాన్ని స్వీకరించి ప్రజలకు మేలు చేసే విధంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు శ్యామల నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తున్న జర్నలిజాన్ని కాపాడాలి. జర్నలిస్టులపై దాడులు జరగకుండా రక్షణ కల్పించాలి అని కోరారు. దీనికి స్పందించిన సీఐ మొలుగూరి రవి,ఎల్లవేళలా జర్నలిస్టులకు, ప్రజలకు రక్షణ కల్పిస్తాము. చట్ట పరిధిలో నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండలం వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు శ్యామల నాగరాజు - సాక్షి డిజిటల్ న్యూస్,ఉపాధ్యక్షుడు కర్నె విజయ్ - తొలి వెలుగు,ప్రధాన కార్యదర్శి భూతం శ్రీకాంత్ - వన్ నేషన్,కార్యదర్శి గట్టు శ్రవణ్ కుమార్ - 9టీవీ మీడియా న్యూస్,సభ్యులు మహ్మద్ రిజ్వాన్ - వార్త వేదిక సూర్య తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత



**మోత్కూరు, ఆగస్టు 08 ( వార్త వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్ కు చెందిన ఆరె జహంగీర్ ఇటీవల అకాల మృతి చెందారు. శనివారం ఆ కుటుంబాన్ని అంగడి బజార్ స్నేహితులు పరామర్శించారు. కుటుంబానికి మనోధైర్యం కల్పించి స్నేహితులంతా కలిసి సేకరించిన రూ.67 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు బోయిని యాకు, ఎడ్ల తిరుమలేష్, పురుగుల శ్రీను, అవిశెట్టి యాదగిరి, బుర్ర ఉపేందర్, అవిశెట్టి కిరణ్ కుమార్, పురుగుల మల్లేష్, ఎడ్ల శేఖర్, అవిశెట్టి మధు, ఎలిమినేటి సాయికుమార్, అవిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి**

**- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ**




**భువనగిరి టౌన్ ఆగస్టు 8, వార్త వేదిక సూర్య :** బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు కార్పొరేట్ అనుకూల విధానాలను ఎండగడుతూ ఈ నెల 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. శనివారం పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో సీపీఎం పట్టణ కార్యదర్శివర్గ సమావేశం గంధమల్ల మాతయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సంఘాలు నిర్వహిస్తున్న జైల్ భరో కార్యక్రమానికి సీపీఎం పట్టణ కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికులు, రైతులు, సామాన్య ప్రజలకు నష్టం కలిగించే విధానాలను వేగంగా అమలు చేస్తోందని ఆమె విమర్శించారు. ఎందరో పోరాట యోధుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్ర్యాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. కార్మికుల పని దినాలను 8 గంటల నుంచి 12 గంటలకు పెంచేందుకు యాజమాన్యాలకు స్వేచ్ఛ కల్పిస్తున్నారని, సమ్మె హక్కుపై ఆంక్షలు విధిస్తూ కార్మిక సంఘాల గుర్తింపు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను కష్టతరం చేస్తున్నారని అనురాధ పేర్కొన్నారు. వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు వనం రాజు, కల్లూరి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 81 || ఆదివారం ఆగస్టు, 9, 2026 ||



యాదాద్రి భువనగిరి

# ఘనంగా బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత జన్మదిన వేడుకలు

- మోటకొండూరులో కేక్ కట్ చేసి, బ్రెడ్ పంపిణీ చేసిన నాయకులు
- భాస్కరుని పద్మ ఆధ్వర్యంలో కార్యక్రమం.. ముఖ్య అతిథిగా సర్పంచ్ జయమ్మ
- పేద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు

మోటకొండూరు, ఆగస్టు 08(వార్త వేధిక సూర్య ):- ఆలేరు శాసనసభ్యులు (ఎమ్మెల్యే) బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత జన్మదిన వేడుకలను శనివారం మోటకొండూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకురాలు భాస్కరుని పద్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ భూమండ్ల జయమ్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయమ్మ, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి బీర్ల అనితకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆయురారోగ్యాలతో ఆమె ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుప కోవాలని ఆకాంక్షించారు. అనంతరం స్థానికులకు, పేదలకు బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమండ్ల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు, మాజీ ఎం పీటీసీ రామకృష్ణ, నాయకులు భూమండ్ల వెంకటేష్, బుగ్గ నరసింహా, భూమండ్ల మహేష్, భూమండ్ల శోభ,



భూమండ్ల స్వరూప, అలివేలు, గోగికర్ లలితాబాయి, రేగు మౌనిక తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన వాకిటి



వలిగొండ: ఆగస్టు 8 (వార్తా వేదిక సూర్య) : వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన నిరుపేద బత్తిని అంజమ్మ అనారోగ్య కారణాలతో శనివారం మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహం పై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల స్వామి, కొడితల కరుణాకర్, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం డైరెక్టర్ దామెర అంజయ్య, రేఖ మచ్చి, వేముల అనిల్, ఎర్ర సాయి, ఆకుల మత్స్యగిరి, జినుకల మల్లేష్, మర్రి ముత్యాలు, మారగొని శ్రీను, మాటూరి సాయి, బత్తిని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మీడియా పబ్లిసిటీ విభాగం చైర్మన్‌గా నియామకం

- చామల కిరణ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు

భువనగిరి టౌన్ ఆగస్ట్ 08 వార్త వేదిక సూర్య తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మీడియా పబ్లిసిటీ డిపార్ట్‌మెంట్ చైర్మన్‌గా నియమితులైన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని తన నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి



విస్తృతంగా తీసుకెళ్లడంలో మీడియా పబ్లిసిటీ విభాగం కీలక పాత్ర పోషించాలని వారు పేర్కొన్నారు.నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చాలని ఆకాంక్షిస్తూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు హీరేకార్ శ్రీను. ఎం.డి. కరీం తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థాన ఏఈఓ శ్రవణ్‌కు వినతిపత్రం ఇచ్చిన యాదాద్రి పరిరక్షణ కమిటీ



యాదగిరిగుట్ట ఆగష్టు 8 (వార్త వేదిక సూర్య) :యాదగిరిగుట్ట కొండ పైన వర్తక సంఘం పేరుతో కొనసాగుతున్న దుకాణాలను రాష్ట్ర గౌరవ హైకోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ ను నెంబర్ (ఔ.్రా చీశీ 24140/2026 ) తక్షణమే అమలు చేయాలని కోరతూ దేవస్థాన ఏ ఈ ఓ శ్రవణ్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయం లో గౌరవ హైకోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్న నేపథ్యంలో వర్తక సంఘం పేరుతో కొనసాగుతున్న దుకాణాల్లో వ్యాపార కార్యకలాపాలను వెంటనే నిలిపివేసి, న్యాయస్థాన ఆదేశాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని అధికారులను కోరడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో బుగ్గ ఆంజనేయులు, కర్రె ప్రవీణ్, కాటబత్తిని ఆంజనేయులు , బండి అనిల్, పల్లపు బాలయ్య, దండ బోయిన వీరేష్ , మాటూరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు...

## మానసిక వికలాంగులకు పండ్ల పంపిణీ

వలిగొండ : ఆగస్టు 8 ( వార్తావేదిక సూర్య ): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం టేకులసోమారం గ్రామంలోని సాధన దివ్యాంగుల సేవా సంస్థ నందు ఇటీవల అకాల మరణం చెందిన పరాంకుశం యశ్వంత్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు పరాంకుశం స్వాతి రఘు నారాయణ దంపతులు దివ్యాంగులకు పండ్ల పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామన్నపేట సెకండ్ క్లాస్ కోర్ట్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య మాట్లాడుతూ,ఇలాంటి సేవా కార్యక్రమాన్ని యశ్వంత్ తల్లిదండ్రులు నిర్వహించడం సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పరాశీకుశం కౌసల్య కృష్ణస్వామి,పరాశీకుశం షణ్ముఖ స్వామి,పరాశీకుశం వెంకన్న, టిఎస్ఆర్టీసీ మెకానిక్ బుంగమట్ల కిష్టయ్య మరియు సంస్థ నిర్వాహకులు సురేఖారెడ్డి, మధుసూదన్ రెడ్డి,జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన పోత్నక్ ప్రమోద్ కుమార్

భువనగిరి టౌన్ ఆగస్ట్ 08 , వార్త వేదిక సూర్య టీపీసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ డిపార్ట్‌మెంట్ చైర్‌పర్సన్‌గా భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి నియమితులైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు.యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల అధ్యక్షుడు కొప్పుల వెంకటరెడ్డి, చామల యువసేన సభ్యుడు మహమ్మద్ అతార్, కొండమడుగు మాజీ సర్పంచ్ వేణు గౌడ్, రాచమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జిల్లా నాయకులు డా.ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

భువనగిరి టౌన్ అగస్టు 8 ,వార్త వేదిక సూర్య : భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో జిల్లా ప్రముఖ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై శాలువాతో సన్మానించారు అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పలువురు ఆశీర్వదించారు. అతి చిన్న వయసులోనే జిల్లాలో మంచి పేరు సంపాదించుకొని సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ ఏ ఆపద వచ్చినా వారికి సహాయం చేస్తూ అండగా నిలబడుతున్నారని పలువురు అన్నారు.పలుచోట్ల అన్నదానాలు ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా డా.ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్క పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో. పట్టణ



అధ్యక్షుడు ఏవి కిరణ్.బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అధ్యక్షులు జనగాం పాండు,ప్రధాన కార్యదర్శి నీలం ఓం ప్రకాష్ గౌడ, భువనగిరి మండల్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జక్కా రాఘవేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సుబ్బారు బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీ కేశవ పట్నం రమేష్,మాజీ సింగల్ విండో చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్ పి టీ సి సందేలా సుధాకర్, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పండు, టౌన్ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఏ ఆంజనేయులు, సర్పంచులు ఉప సర్పంచ్ లు.వార్డు మెంబర్లు. పార్టీ నాయకులు.కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



మోత్కూరు, ఆగస్టు 08 ( వార్త వేదిక సూర్య): దేశవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆగస్టు10న సిపిఎం రాష్ట్ర కమిటీ తలపెట్టిన జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి కోరారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పాలనలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, కార్మిక, రైతు,వ్యవసాయ కార్మికుల హక్కులపై తీవ్ర దాడిచేస్తుందని విమర్శించారు. కార్పొరేట్ లాభల కోసమే ప్రభుత్వ రంగ సంస్థలను బలహీన పరచి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ, లేబర్ కోడ్లు తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తూ గ్రామీణ పేదల జీవనోపాదిని దెబ్బతీస్తున్న బీజేపీ విధానాలను దేశ ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగే జైల్ భరో కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా కార్మికులు, రైతులు ప్రజలు అధిక సంఖ్యలో కదలి రావాలని పిలుపునిచ్చారు.

## చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



మోత్కూరు, ఆగస్టు 08 (వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం 2023 ఎన్నికల ముందు చేనేత కార్మికులకు ప్రకటించిన పథకాలు అన్నిటిని అమలు చేయాలని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కూరపాటి రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పద్మశాలి సంఘం పట్టణ కార్యవర్గ సమావేశం రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతన్న భరోసా , ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరం కావోస్తున్నా పొదుపు బకాయిలను ఇంతవరకు విడుదల చేయలేదన్నారు.ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ఎలగందుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పసునూరి యాదయ్య, కోశాధికారి నోముల రమేష్, నాయకులు జోగు రామచంద్రం, పసునూరు రమేష్,వంగరి బాలరాజు, బిరుదుశ్రీను, గుర్రం రవి, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు జల్ది రాములు, మాజీ అధ్యక్షులు పెండెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జక్కిడి ప్రభాకర్ రెడ్డి, శివచరణ్ రెడ్డిలను సస్పెండ్ చేయాలి

- కుతాడి సురేష్

భువనగిరి టౌన్ ఆగస్ట్ 08 వార్త వేదిక సూర్య : యాదాద్రి భువనగిరి జిల్లా ఎరుకల సామాజిక వర్గానికి చెందిన బుడ్డ సత్యనారాయణ, ఆయన భార్య, పిల్లలను దుర్భాషలాడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జక్కిడి శివచరణ్ రెడ్డి తండ్రి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ఆయన కుమారుడు శివచరణ్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆదివాసుల ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్ డిమాండ్ చేశారు.

.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం స్పందించి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, శివచరణ్ రెడ్డిలను పార్టీ నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని కుతాడి సురేష్ కోరారు.

బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ప్రజా సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# యాదగిరిగుట్టలో ఘనంగా కల్లూరి జన్మదిన వేడుకలు

యాదగిరిగుట్ట ఆగష్టు 8 (వార్త వేదిక సూర్య) : బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఆలేరు నియోజకవర్గం నేత కల్లూరి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం యాదగిరిగుట్టలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైకుంఠ ద్వారం వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానుల సమక్షంలో కేకును కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. అంతకుముందు ఆయన ముఖ్య నాయకులతో కలిసి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్లూరు రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ప్రజల సేవకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ప్రజల సేవలో గడుపుతానని, వర్షాలతో ఈ ప్రాంతం సస్యశ్యామలం కావాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఆయన వెంట స్థానిక టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బిఆర్ఎస్ మైలారి గూడెం సర్పంచ్ మా రెడ్డి కొండల్



రెడ్డి, పట్టణ జనరల్ సెక్రటరీ పాపట్లనరహరి, అంకం నరసింహ ఎల్ల స్వామి, బట్రాజ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు -రాజన్నగూడెం రోడ్డు పనులను వేగవంతం చేయాలి

- ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు, ఆగస్టు 08 ( వార్త వేదిక సూర్య ): మోత్కూరుబిబిరాజన్నగూడెం రోడ్డు పనులను వేగవంతం చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం స్థానిక పనకబండ చౌరస్తా నుండి రాజన్నగూడెం వరకు 2.కిలోమీటర్ల మేర అధ్వానంగా ఉన్న రోడ్డు పనులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో ఈ రోడ్డు అధ్వానంగా ఉండేదని, తాను ఎమ్మెల్యే గెలిచిన తర్వాత అనేకమార్లు అధికారుల దృష్టికి



తీసుకుపోయినప్పటికీ కొంతమేర పూర్తి చేసి, అసంపూర్తిగా వదిలేశారని తెలిపారు. సరైన కాంట్రాక్టర్ లేక ఈ రోడ్డు పనులు ఆలస్యమైందని ఇప్పటికైనా ఈ రోడ్డు పనులు బి.టి.రోడ్డుగా తొందరగా పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా జామ చెట్ల బావి బిబికొండాపురం రోడ్డు దుస్థితి పై మాట్లాడుతూ ఈ రోడ్డు బి.టి. రోడ్డుగా మార్చేటప్పుడు అక్కడ కూడా బి.టి. రోడ్డు పూర్తిచేయాలని కాంట్రాక్టర్ కు తెలియజేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, చేనేత సహకార సంఘం అధ్యక్షులు వంగరి రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పోచం జగన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అవిశెట్టి అవిలిమల్లు, జిల్లా, మండల నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, గడ్డం సోమ నర్సయ్య, బొల్లేపల్లి వెంకటయ్య,గనగాని నర్సింహ్మా, పల్లపు సమ్మయ్య దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**